సంపుటం 18 సంచిక 190 | రిజిస్టరు నం. 45 స్టా.మ. 1925

గోలకొండపత్రిక

హైద్రాబాదు 23-8-1960 మంగళవారం | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. | 4 పేజీలు: 7 నయాపైసలు

ఫిజోకు బ్రిటన్ ఆశ్రయంలో తప్పులేదు

హైద్రాబాద్, ఆగస్టు 22

నాగ నాయకుడు ఫిజోకు బ్రిటిష్ ప్రభుత్వం ఆశ్రయమివ్వడంలో తప్పేలేదని సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ అన్నాడు.

"ఫిజోను బ్రిటిష్ వారు తమ దేశంలో బ్రతకడానికి అనుమతించారు. ఇంతకన్నా వారు చేసిందేమీ లేదు. భారతప్రభుత్వంతో బ్రిటన్ స్నేహసంబంధాల పరిపోషించుకుంటూఉన్నది. ఇదేవిధంగా భారతదేశంగూడా టిబెట్ నాయకుడు దలైలామాకు ఆశ్రయమిచ్చినది" అని జయప్రకాశ్ తెలిపారు.

తాండూరు తాలూకాలో కాటకస్థితి

హైద్రాబాద్, ఆగస్టు 22

వర్షాలు లేనందువల్ల తాండూరు తాలూకాలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. చెర్వులువు, బావులు ఎండిపోయాయని పశువులకు నీరుదొరకడం దుర్లభమవుతున్నదని తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ వి. రామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈతాలూకాలో పశుగ్రాసం కొరత గూడా ఏర్పడినది. పశువులకు ఆకులమేత పెట్టబడుతున్నది. వ్యవసాయ కార్మికులు నిరుద్యోగులయినారు. రోజుకు నాల్గు అణాలకూలీ దొరకడంకూడా కష్టమైపోతున్నది. ధరలు చాలా పెరిగిపోయి బీదలఅవస్థలు పెరిగాయి. నేరాలసంఖ్య హెచ్చింది.

సంపద ఆర్థికాధికారం కొందరి చేతుల్లో పరిమితం కారాదు

సోషలిస్టు సమాజ నిర్మాణానికి భారతదేశం కృతనిశ్చయమైంది

ఏ శక్తీ యీ సంకల్పాన్ని మార్చలేదని లోకసభలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

మూడో ప్రణాళిక ముసాయిదాపై చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో మూడవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాపై చర్చను ప్రారంభిస్తూ సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలని భారతదేశం కృత నిశ్చయమైనదని అన్నారు.

ప్రభుత్వం ప్రణాళిక విషయమై కఠినమైన వైఖరిని అవలంబించదని ఆయనన్నారు. అయితే దేశంయొక్క లక్ష్యాలు మాత్రం నిర్దేశించబడుతాయి. అంటే భారతదేశం పురోగమించాలని కోరుతూ, ప్రజల జీవన స్థాయి పెంపొందాలని వాంఛిస్తాం. అదే సోషలిస్టు సమాజ నిర్మాణం.

భారతదేశంలో మనం యీ విషయంలో పట్టుదలగా ఉన్నామని ఆయనన్నారు. దీనిని ఏశక్తి సడలించలేదు.

దేశాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయడంవలన వచ్చిన ఐదవవు ఆదాయం ఎటుపోతున్నదో కచ్చితంగా తెలుసుకొనేందుకు ఒక నిపుణుల (విచారణ) సంఘాన్ని నియమించడం అవసరమని ప్రధాని అన్నారు.

ప్రథమ, ద్వితీయ ప్రణాళికా కాలములో పెరిగిన 40 శాతం జాతీయాదాయం, 20 శాతం వ్యక్తి ఆదాయం ఎటుపోయినవనే న్యాయమైన ప్రశ్న ఉద్భవిస్తుందని నెహ్రూ అన్నారు. అందువలన యీ విషయాన్ని దర్యాప్తు చేయడానికి నిపుణుల సంఘాన్ని నియమించిడము చాల అవసరమని సభకూడ భావించవచ్చునన్నారు. ఆ అదనపు ఆదాయము ఏ విధముగా పంచబడుతున్నదో కచ్చితముగా తెలియాలి.

హర్షధ్వానాల మధ్య నెహ్రూ యిలా ప్రకటించారు: "ఆ దనపు జాతీయాదాయము, వ్యక్తి ఆదాయం కేవలము 10 శాతం ప్రజలకే ప్రయోజనాన్ని కలిగించి, 90శాతము ప్రజలు ఎట్టి ప్రయోజనాన్ని పొందకుంటే మంచి ఫలితము కలిగినట్లుకాదు. అందువలన మనము సంపద ఎక్కువగా ఒకే చోట కూడకుండా నిరోధించాలి."

కొద్దిమంది చేతులలో సంపద కేంద్రీకృతము కావడాన్ని నిరోధించి తీరాలన్నారు.

తమ ప్రభుత్వ లక్ష్యము సోషలిజం స్థాపనేనని పునరుద్ఘాటిస్తూ ఇందులో మార్పేమీ ఉండదని ఉద్ఘాటించారు.

కొన్నికంట్రోళ్ళకు లోబడి ప్రయివేటు రంగము పనిచేయాలన్నారు. ధరలు కంట్రోలులో ఉండాలి. అందుకు అవసరమైతే కంట్రోళ్ళను తిరిగి ప్రవేశపెట్టవచ్చు. అయితే అవినిత్యావసర వస్తువులకే పరిమితమై ఉంటాయి.

అన్నిజీవనరంగాలలోనూ ప్లానింగ్ చాల అవసరమని ప్రధాని ఉద్ఘాటించారు. శాస్త్రము, టెక్నాలజీ పురోగమించడముతో అన్ని దేశాలు ప్లానింగ్ పట్ల శ్రద్ధ పూనుతున్నవి.

ప్రాధాన్యతల విషయములో విభేదాలుండవచ్చుననీ, కొద్దిమంది మినహా ప్లానింగ్‌ను ఎవరూ వ్యతిరేకించరనీ ఆయనన్నారు. మానవ జీవనములోని నైతిక, ఆధ్యాత్మిక అంశాల్ని నిర్లక్ష్యంచేయాలని తానన్నడం లేదన్నారు

నిజానికి శాస్త్రం టెక్నాలజీ పరిష్కరించవలసినవి చాల ఉన్నవి ఆ అంశాలకు అధిక ప్రాధాన్యం యివ్వాలి. అధునిక జీవనం శాస్త్రం, టెక్నాలజీ అభివృద్ధిపై ఆధారపడి ఉంది. అవి పురోగమించడంతో జీవితం కూడ మారుతుంది.

పరిస్థితుల్ని అవగాహన చేసుకొని సమస్యల్ని పరిష్కరించడమే ప్లానింగ్ అని నెహ్రూ వర్ణించారు. పాపు అయినా, పరిశ్రమ అయినా, రాష్ట్రమయినా ఏమైనా ప్లానింగ్ అవసరం. అంతా ముందు చూపుతో వ్యవహరించాలి. అయితే తాను ప్లానింగ్ సూత్రాల విషయమై వివాదాలకు దిగడం లేదన్నారు. ప్లానింగ్ ఒక్కటే శరణ్యమని అన్ని దేశాలు ఆమోదించినవని మాత్రం తాను చెప్పగలనన్నారు.

చాల ఆలోచనతో ప్లానింగ్ కమీషన్ మూడవ ప్రణాళిక ముసాయిదాను తయారుచేసింది. కమీషన్ దేశములోనూ, విదేశాలలోనూ గల నిపుణులతోసహా అన్ని తరహాల మనుష్యుల్ని సంప్రతించినది. అయితే ఆ ముసాయిదాయే ఖరారు అనే వైఖరిలో ప్రభుత్వం వ్యవహరించడంలేదు. ఆ ప్రణాళికను అవసరమైన విధంగా మార్చుకోవచ్చు. దీని ఆశయాలు చాలవరకూ ద్వితీయ ప్రణాళికలో ఉన్నవి.

జాతీయాదాయాన్ని సంవత్సరానికి ఐదుశాతం పెంచడం. ఆహారధాన్యాల విషయమై స్వయం సమృద్ధిని సాధించడం, అధిక పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తి ఎగుమతుల్ని పెంచడం, ఉక్కు యంత్రపరికరాలు తయారుచేసే పెద్ద పరిశ్రమల్ని నెలకొల్పడం, ధరల్ని అదుపులో పెట్టడం ఆదాయాలలోనూ, సంపదలోనూ గల వ్యత్యాసాల్ని తొలగించి ఆర్థిక స్థోమత సమ పంపిణీకి దోహదం చేయడం తృతీయ ప్రణాళిక లక్ష్యాలు.

ప్లానింగ్ వర్తమానానికీ, సమీప భవిష్యత్తుకూ మాత్రమే గాక చాల కాలంవరకూ ఉద్దేశించి ఉంటుందన్నారు- భారతదేశంలో అది అనేక తరాలకు ఉపయోగపడేట్లుంటుంది. దేశం వందవిధాల పురోగమించగోరుతున్నందున ప్రాధాన్యతల్ని రూపొందించాలన్నారు-

సమాజ సంపదలు, యితరఅంశాల్ని గమనించాలి- ఒక ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పాలంటే దాన్ని ఎలా నిర్మించాలి, దాన్ని నిర్వహించే వారికెలా శిక్షణ గరపాలి అనే అంశాల్ని పరిశీలించాలి-

మొత్తం భారతదేశ వాతావరణాన్ని మార్చడానికి ప్రయత్నించాలన్నారు- దేశాన్ని పారిశ్రామికం చేయడానికి వయోజనవిద్యను విస్తృత పర్చడం చాల అవసరం- పారిశ్రామిక విప్లవం జరిగిన దేశాలలో ఉచిత నిర్బంధవిద్య తప్పనిసరి. మనదేశాన్ని పెద్దఎత్తున పారిశ్రామికం చేయాలి- కేవలం కొన్ని మిల్లుల్ని నెలకొల్పడంతో సరిపెట్టరాదు. అమెరికా, రష్యాల నుండి ఎప్పుడూ పరికరాల్ని కొనడంతో సరిపెట్టుకోకూడదు అందువలన యంత్రాల్ని తయారుచేసే భారీ పరిశ్రమల్ని నెలకొల్పడం ద్వారానే దేశాన్ని త్వరితగతిని పారిశ్రామికం చేయగలమన్నారు.



కాంగో రాజధాని లియోపాల్డువిల్లికు గత శనివారం బయలుదేరిన భారత భటనికదళం వందనాన్ని పాలం విమానాశ్రయంలో భారత ప్రభుత్వ ఉపరక్షణమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య స్వీకరిస్తున్నప్పటి ఫొటో. ఈ సైనికులసంఖ్య 92. కాంగోలోని ఐక్యరాజ్య సమితి దళాలలో భాగంగావ్యవహరించడానికై వారు అమెరికా విమానాలలో బయలుదేరి వెళ్ళారు.

పి.సి.సి. ఎన్నికల సంఘ వివాద పరిశీలనకు శ్రీ కామరాజ్ రాక

ఎన్నికల సంఘానికి సంబంధించని ఇతర సమస్యలలో జోక్యం కల్పించుకోమని స్పష్టీకరణ

ఐక్యసంఘటన ప్రతినిధుల కోర్కెల నిరాకరణ

హైద్రాబాద్, ఆగస్టు 22

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ వ్యవహారంలో ఎ. పి. సి. సి. లోని రెండు వర్గాలలో ఉత్పన్నమైన విభేదాల సమన్వయపరచడానికి మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ నేడు ఇక్కడికి వచ్చారు.

రెండు వర్గాల ప్రతినిధులు నేటి సాయంత్రం శ్రీ కామరాజ్‌ను కలిశారు. రేపు గూడా కామరాజ్ వీరితో చర్చించి వాస్తవ పరిస్థితుల ఆకళింపు చేసుకొని తమ సలహాను ఇవ్వగలరు. కామరాజ్ రేపే మద్రాస్‌కు వెళ్ళిపోతారు.

బేగంపేటవి మానాశ్రయములో మద్రాస్ ముఖ్యమంత్రికి ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్యనాయకత్వాన ఘనమైన స్వాగతాన్నిచ్చారు రాష్ట్రకాంగ్రెస్ వాదులు ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, పబ్లిక్ వర్కుల మంత్రి శ్రీఅల్లూరిసత్యనారాయణరాజు, ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డి విద్యామంత్రి పట్టాభి రామారావు, ప్లానింగు సమాచార శాఖల మంత్రి పి రంగారెడ్డి చిన్నతరహా పరిశ్రమలమంత్రి కొండా లక్ష్మణ్ వ్యవసాయమంత్రి ఎన్.రామచంద్రారెడ్డి ఆరోగ్య వైద్యశాఖల మంత్రి పి. వి. జి. రాజు దేవాదాయ శాఖమంత్రి కె. చంద్రమౌళి వీరికి స్వాగతం చెప్పినవారిలో కలరు. ఎ. పి. సి. సి. అధ్యక్షులు నరోత్తమరెడ్డి అస్వస్థత కారణంగా విమానాశ్రయానికి రాలేదు.

ఎ.పి.సి.సి కార్యదర్శులు ముగ్గురు వి. బి రాజు, వెంకట్రావు, మంతెన వెంకట రాజుగారలు కామరాజ్‌ను పుష్పమాలాలంకృతంచేశారు.

ముఖ్యమంత్రి వెంట కామరాజ్ గ్రీన్‌లాండ్స్‌కు వెళ్లారు. వారు శ్రీ సంజీవయ్య అతిథిగా ఉంటారు.

శ్రీ కామరాజ్‌ను రెండు రోజుల క్రితం ప్రదేశ్ కాంగ్రెస్‌లో ఒక ప్రత్యేక గ్రూపుగా ఏర్పడిన ఐక్య సంఘటన ప్రతినిధులు కలుసుకొని కొన్ని కోర్కెలను వెల్లడించినట్లు తెలుస్తున్నది. ఈ కోర్కెలలో మంత్రి వర్గ పునర్ నిర్మాణం జరుగవలెనని ఈ సంఘటన ప్రతినిధులు పట్టుదలతో వాదించినట్లును, ప్రదేశ్ కాంగ్రెస్‌లో మార్పులు జరుగవలెనని కోరినట్లును అభిజ్ఞ వర్గాలద్వారా తెలియవచ్చినది కాని శ్రీ కామరాజ్ ఈ రెండు కోర్కెల నిరాకరించారని ఎన్నికల సంఘ వ్యవహారం మాత్రమే పరిశీలించడానికి తమను కాంగ్రెస్ హైకమాండ్ పంపినదని పై రెండు కోర్కెలలో తమకు ప్రమేయంలేదని స్పష్టీకరించారని తెలుస్తున్నది.

పాలైబ్యాంక్‌లో డబ్బు వేసుకొన్నవారికి రక్షణ

కల్పించేందుకు తాత్కాలిక పథకాన్ని తయారు చేశానని శ్రీ శంకర్

న్యూఢిల్లీ, ఆగస్టు 22

పాలై బ్యాంక్‌లో డబ్బు వేసుకొన్నవారి ప్రయోజనాల్ని రక్షించేందుకు అమలు జరప వీలయే ఒక పథకాన్ని తాను రిజర్వుబ్యాంక్ ముందుంచానని కేరళ ఉపముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నేడిక్కడ విలేఖరులకు చెప్పారు.

ఈ పథకం విషయమై రిజర్వు బ్యాంక్‌తోనూ, ఆర్థిక మంత్రితోనూ మళ్ళీ చర్చలు జరుపుకున్నానన్నారు. ఈ చర్చల ఫలితంగా "ఆ విశాల పథకం" ఒక రూపానికి రాగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

అంతకుముందు శ్రీ శంకర్ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, రిజర్వు బ్యాంక్ సీనియర్ ఉద్యోగుల మధ్య జరిగిన సమావేశంలో పాల్గొన్నారు ఆ సమావేశంలో పాలై బ్యాంక్ ఆస్తుల్ని గురించి ఆ బ్యాంక్ డైరక్టర్లు, రిజర్వుబ్యాంక్ యిచ్చిన లెక్కలు పరిశీలించబడినవి. మొత్తం ఆస్తిరు 1.50 కోట్లు కాదనీ, అదిరు. 2 కోట్లవరకూ ఉండవచ్చుననీ ఆ సమావేశంలో అంగీకరించబడిందన్నారు.

శ్రీ శంకర్ నేటిరాత్రి త్రివేంద్రంకు బయలుదేరుతున్నారు.

వర్షాలకై యజ్ఞం

బొలారం, ఆగస్టు 22

ఈ ప్రాంతమున వర్షములు లేనందునే శ్రీ ఆంజనేయ దేవాలయము, గీతాగూడెం, బొలారం స్టేషన్ సమీపమున బుధవారము తేది 24-8-60న ఉదయము 8 గంటలనుండి శ్రీ స్వామి రామదాస్ అధ్యక్షతన పురప్రముఖులైన శ్రీ గుమ్మడి బాగిరెడ్డి, శ్రీ అనంతరెడ్డి, శ్రీ సూర్యయ్య ప్రభృతుల, భక్తుల సహాయమున శ్రీ రుద్ర సహస్ర గాయత్రి యజ్ఞము జరుప నిశ్చయించడమైనది. భక్తులందరున్ను పాల్గొని యజ్ఞమును జయప్రదము గావించి శ్రీ భగవంతుని కరుణకు పాత్రులుకావాలని శ్రీ ఆంజనేయ దేవాలయ కమిటీ కార్యదర్శి విజ్ఞప్తిచేస్తున్నారు.

కాంగ్రెస్ వర్గాలలో ఐక్యతా సాధన

హైద్రాబాదు జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

హైద్రాబాద్, ఆగస్టు 22

ప్రదేశ్ ఎన్నికల కమిటి వ్యవహార సందర్భంగా తలెత్తిన విభేదాల సమన్వయ పరచడానికి తెలంగాణా నాయకులు తగు కృషి చేస్తున్నారు నేటి సాయంత్రం డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి త్రూప్‌బజారులో హైద్రాబాదు జిల్లా కాంగ్రెస్‌కమిటి వర్కర్ల సమావేశాన్ని జరిపారు. దీనికి వ్యవసాయమంత్రి ఎన్. రామచంద్రారెడ్డి ఆరోగ్య మంత్రి పి వి. జి. రాజు మంత్రి కొండా లక్ష్మణ్, గోపాల్ రావు ఎక్బోటే. వి.బి రాజు, జె. వి నర్సింగరావు, డి. హనుమంతరావు, అహ్మద్ అలీఖాన్, బొమ్మకంటి సత్యనారాయణ, టి. హయగ్రీవాచారి, సాంఘికసంక్షేమమంత్రిణి మాసూమా బేగం హాజరయ్యారు.

నిజా, సుగర్ ఫ్యాక్టరీ

ఆజంజాహి మిల్సు

హైద్రాబాద్, ఆగస్టు 22

కంపెనీల చట్టపు 330 సెక్షన్‌ను అనుసరించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ (పారిశ్రామిక నిధి) నిజాం సుగర్ ఫ్యాక్టరీ మరియు ఆజంజాహిమిల్సు మేనేజింగ్ ఏజన్సీని వదలుకొన్నది.

ఇండో-పాక్ సమష్టి రక్షణ విధానం

సీటో, నాటోల వలె గాక పరస్పర ఘర్షణ నివారణకు మాత్రమే ఏర్పరచుకోవాలని జయప్రకాశ్

హైద్రాబాద్, ఆగస్టు 22

"ఈ మధ్య కొన్ని సంవత్సరాలనుండి ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య స్నేహ వాతావరణం అభివృద్ధి చెందుతున్నది ఇదే సామరస్యం కొనసాగిన కాలువనీటి వివాదంవలె కాశ్మీరు సమస్యగూడా సుహృద్భావ పూర్వకంగా పరిష్కారం కావచ్చును."

నేటి సాయంత్రం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జయప్రకాశ్ నారాయణ పై విధంగా అన్నారు. భౌగోళికంగా ఇండియా-పాకిస్తాన్‌లు అతి సన్నిహితమైనవని ఇవికలసి వ్యవహరిస్తూ తమ దేశాల రక్షించుకోవలసి ఉన్నదని వీరన్నారు. పాకిస్తాన్ పై దాడి జరిగిన దాదాపు ఇండియా మీద దాడివంటిదేనని కావున ఒక విధమైన సమష్టి రక్షణ విధానాన్ని ఇవి రూపొందించుకోనడం తగునని జయప్రకాశ్ అన్నారు.

తాము సూచించిన సమష్టి రక్షణ సీటో లేక నాటోమాదిరి ఉండవలసిన అవసరంలేదని ఇండియా పాకిస్తానులు పరస్పరం ఘర్షణకు దిగకుండా ఉండటానికిసంబంధించినదేనని పాకిస్తానులో ఏదో వారికి భారతదేశం తమపై దురాక్రమణ చేయగలదన్న భావన ఉన్నదని పత్రికా ప్రతినిధులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నారాయణ్ వివరించారు. ఇట్టి రక్షణ విధానాన్ని ఏర్పరచుకోనడంవల్ల ఒకరిపైఒకరికలిగిన భయసందేహాలు తగ్గగలవనిఉభయదేశాల రక్షణ వ్యయంలో చాలాపొదుపుసాధించడంసాధ్యంకావచ్చునని అన్నారు. పైపెచ్చుపాకిస్తానుకు ఇండియా స్నేహభావంవల్ల విశ్వాసం కలుగుతుందని ఉద్రిక్తత తగ్గుతుందని భారతదేశంపై పాకిస్తానుకుగల అనుమానమే అది పాశ్చాత్య రాజ్యాల కూటమితో పొత్తు కలిసేలా చేసిందని జయప్రకాశ్ పేర్కొన్నారు.

ఆయూబ్ ఖాన్ ప్రభుత్వ స్థిరత్వం పాత్ పత్రికలు ఇండియాపై అనుసరిస్తున్న విధానంలో మార్పు శుభసూచనలని వీరన్నారు. మారిన పరిస్థితులలోనే సరిహద్దులగూర్చి ఒప్పందం కాలువనీటి వివాద పరిష్కారం సాధ్యం అవుతున్న వన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ బలాబలాలు

అధికార పక్షానికే అధికసంఖ్యాబలం

హైద్రాబాద్, ఆగస్టు 22

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘమును ఎన్నుకోడానికి పి. సి. సి. లో నెల 28న సమావేశం కానున్నది. ఈ సందర్భంలో ఉభయ పక్షాలు తమ బలాలను సమీకరించుకొంటున్నాయి. ఐక్య సంఘటన ఏర్పాటు చేసుకున్న పక్షంవారు అధిక బలాన్ని సంపాదించుకొనుటకు తంటాలు పడుతున్నారు కాని వీరి ప్రయత్నాలు కొనసాగే అవకాశం లేదని తెలుస్తున్నది.

ప్రస్తుత అందనాలబట్టి అధికార పక్షానికే పి. సి. సి. లో అధిక సంఖ్యాబలం కలదని చెప్పవచ్చును. మొత్తం మూరువందల డెలిగేట్లలో అధికార పక్షానికి 210 ఓట్లవరకు రాగలవని విశ్వసింపవచ్చును. అందువల్ల 28 వ తేదీన జరిగే సమావేశంలో ఏర్పడే ఎన్నికల సంఘంలో ప్రస్తుత నిష్పత్తియే ఉండగలదని ఊహించబడుచున్నది

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు మంత్రి పళ్ళం రాజు గారలు శ్రీకాకుళం తూర్పు గోదావరి జిల్లాల పర్యటించివచ్చారు. ఇచ్చట అత్యధిక సంఖ్యాకులు అధికార పక్షాన్నే బలపరుస్తున్నటులు తేరినది. విజయవాడ స్టేషన్‌లో వీరికి ఆ జిల్లా కాంగ్రెస్ నాయకులు స్వాగతమిచ్చినప్పుడు ఆ జిల్లాలో గూడా వీరికి అధికబలం లభించగలదని చెప్పినట్టు తెలుస్తున్నది.

నెహ్రూ తర్వాత ఎవరు?

హైద్రాబాదు, ఆగస్టు 22

నెహ్రూ తర్వాత దేశానికి ఎవరు నాయకత్వం వహిస్తారు? అని ఆందోళన పడవలసిన అవసరం లేదని శ్రీ జయప్రకాశ్ నారాయణ ఇక్కడ అభిప్రాయపడినారు.

నెహ్రూకు వారసులుఎవరు అను విషయమై శాముచర్చకు దిగదలవడంలేదని పరిస్థితుల ప్రాబల్యాన్నిబట్టి నాయకులు ఏర్పడుతారని మనదేశంలో నాయకులకు కొదువ ఉండబోదని అన్నారు వీరు.

కేంద్ర ఉద్యోగుల సమ్మెపై రాజ్యసభలో చర్చ

రాజ్యసభలో పండిత్ పంత్‌చే వివరాల వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 22

ఈ మధ్య జరిగిన సమ్మె సందర్భంలో సస్పెండు చేయబడిన 26911 కేంద్రఉద్యోగులలో 15149మందితిరిగి వారి ఉద్యోగాలలోనికి తీసుకోబడినారని మిగతా వారి కేసులు పరిశీలింపబడుతున్నాయని నేడు రాజ్యసభలో హోంమంత్రి పండిత్ పంత్ తెలిపారు.

కేంద్ర ఉద్యోగుల సమ్మెపై జరిగిన చర్చలో ప్రసంగిస్తూ శ్రీ పంత్ నేరాలు మోపబడిన 1690 మంది ఉద్యోగులలో 639 కేసులు పరిశీలింపబడినవని రాష్ట్ర ప్రభుత్వాలు వీరి శిక్షల కొట్టివేశాయని ఇప్పుడు 40 మంది మాత్రమే కస్టడీలో ఉన్నారని వెల్లడి చేశారు. తాత్కాలిక ఉద్యోగులుగాఉన్న 241 మంది మాత్రం వారి ఉద్యోగాలనుండి తొలగింపబడినారు మూడు లక్షల మందిసమ్మెలో పాల్గొనగా ఈ కొద్ది మందిపై చర్య తీసుకొనడాన్నిబట్టి ప్రభుత్వం కరుకుగా వ్యవహరించనదని అనడానికి వీలులేదన్నారు.

8 రోజుల్లో కాంగో నుండి బెల్జియం సేనల ఉపసంహరణ

బ్రస్సెల్స్, ఆగస్టు 23

8 రోజుల్లోగా బెల్జియం కాంగో నుండి తన సైన్యం ఉపసంహరణకు అంగీకరించినదని బెల్జియం విదేశాంగ మంత్రాంగ ప్రతినిధి ప్రకటించాడు

ఇప్పుడు కాంగోలో 6 వేల బెల్జియం సైనికులున్నారు. వీరంతా మూడు సైనిక స్థావరాలలో కలరు. కొందరు టెక్నీషియన్లు మినహా అంతా ఉపసంహరింపబడగలరు.

లలిత నారాయణ మిశ్ర

కేంద్ర ఉపమంత్రిగా పదవీ స్వీకరణ

న్యూఢిల్లీ ఆగస్టు 22

శ్రీ లలిత నారాయణమిశ్రా కేంద్ర ప్రభుత్వ ఉపమంత్రిగా నేడు రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ సమక్షములో ప్రమాణస్వీకారం చేశారు. ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వంలోని యితరమంత్రులూ యీప్రమాణస్వీకరణ మహోత్సవానికి హాజరైనారు.

శ్రీమిశ్రా ప్లానింగుకాశ్మీర్, ఉద్యోగ సాధక మంత్రిత్వశాఖలలో ఉపమంత్రిగా పనిచేస్తారని కేంద్ర కార్యదర్శి కార్యాలయం నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

రష్యాపై అమెరికా దురాక్రమణ చర్యలు

జనరల్ అసెంబ్లీచర్చించాలని దాగ్‌కు రష్యా లేఖ

మాస్కో, ఆగస్టు 22

రష్యాపట్ల అమెరికా ఉద్దేశిస్తున్న దురాక్రమణ కార్యక్రమాల వల్ల ప్రపంచ శాంతికే భంగం వాటిల్లుతున్నందున ఈ విషయాన్ని చర్చించేందుకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అజెండాలో చేర్చాలని రష్యా ప్రభుత్వం సమితి ఉన్నత కార్యదర్శి దాగ్ హామర్షెల్డుకు ఒక లేఖ వ్రాసింది.

ఈ లేఖ ఆగస్టు 10 వ రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో సంతకంతో తయారైంది.

ఐక్యరాజ్య సమితి లక్ష్యాలు, ఆశయాలను నిర్లక్ష్యపరుస్తూ అమెరికా ప్రభుత్వం రష్యా ఆకాశపరిధిలోనికి విమానాలను పంపుతూ దురాక్రమణ చర్యల విధానాన్ని కొనసాగిస్తూనే ఉందని ఆ లేఖలో తెలుపబడింది.

1.93 కోట్ల లోటుతో గుజరాత్ కొత్తబడ్జెటు

అయితే కొత్త పన్నులు లేవు

అహ్మదాబాదు, ఆగస్టు 22

నూతన గుజరాత్ రాష్ట్రం ఏర్పడిన మే 1 నుండి 1961 మార్చి 31 వరకూ గుజరాత్ రాష్ట్రానికి కొత్తపన్నులు లేని 1 కోటి93 లక్షల రూపాల లోటు ఉండే బడ్జెటును ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ నేడు రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టారు

ఆదాయం రు 49 కోట్ల 43 లక్షలనీ, ఖర్చు రు. 50 కోట్ల 55 లక్షలనీ అంచనా వేయబడింది.

మెదక్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

సంగారెడ్డి, ఆగస్టు 22

మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సమావేశం ఈ నెల 19 వ తేదీన డి సి సి. అధ్యక్షులు శ్రీ లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగినది. మెదక్ నియోజక వర్గంనుండి పి సి సి సభ్యునిగా శ్రీ కె. నరసింగరావును ఎన్నికచేస్తూ డి. సి. సి. కార్యవర్గం (ఎన్నికల ట్రిబ్యూనల్) ప్రకటించినది.

జహీరాబాద్‌లో తగినంత సభ్యత్వం లేనందున అక్కడినుండి పి. సి. సి సభ్యత్వం గూర్చి డి. ఆర్. ఓ. చేసిన ప్రకటన చెల్లనేరదని డి. సి. సి. కార్యవర్గం ప్రకటించినది.

ఇంగ్లండ్‌లోని భారతీయ ఖడ్గమృగం

లండన్, ఆగస్టు 22

ఇంగ్లండ్‌లోని విన్స్‌నాడే జంతుప్రదర్శనశాలలో భారతీయ ఖడ్గమృగం "మోహిని"కి పిల్లపుట్టకోతోంది. నిర్బంధంలో రెండు పిల్లలను ఈనిన ఖడ్గమృగమిదే. ఇదివరకో పిల్ల పుట్టినది. "మోహినీజా"అనిపేరుపెట్టారు. అమెరికాలోని మిల్‌నాక్ జంతుప్రదర్శనశాలకు, స్విట్జర్లెండ్‌కంటి తెప్పించిన మరో మగ ఖడ్గమృగంతోపాటు పంపించారు. అస్సాంలో పట్టుకున్నారు "మోహినీ" 'మోహన్' అనే మగ ఖడ్గమృగం కోసం.

బొంబాయి మోటారువాహనాల పన్నుచట్టం, మోటార్ స్పిరిట్ పన్ను చట్టాన్ని సవరించడంద్వారా లోటును రు. 43 లక్షలకు తగ్గించడానికి ప్రతిపాదించబడింది.

గద్వాలలో మంత్రి శ్రీ మందుముల ప్రసంగం

గద్వాల, ఆగస్టు 22

ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి శ్రీ మందుముల నరసింగరావు గద్వాలకు 18 వ తేదీన విచ్చేసినారు. శ్రీ పాగా పుల్లారెడ్డి ఆరాత్రి మంత్రికి విందుచేసినారు సాయంత్రం గద్వాల చేనేత సహకార సంఘం వారు మంత్రికి కమ్యూనిటీ హాలులో అల్పాహారవిందు చేసినారు. గద్వాల కాలేజి విద్యా సమితి అధ్యక్షులు శ్రీ రాజా కృష్ణ రాంభూపాలు, కార్యదర్శి పుల్లారెడ్డి మంత్రిని కాలేజికి ఆహ్వానించినారు. మంత్రి గద్వాలలో కలశాల నెలకొనడంపట్ల తమ హర్షాన్ని వెలిబుచ్చినారు.

సాయంత్రంబహిరంగసభకు ముందు శ్రీ మందుములవారు స్థానికములోని కొందరు ప్రముఖుల ఇళ్లకువెళ్లిసమారు మూడువేల రూపాయలు స్కాల్ సేవింగ్స్ పథకంక్రింద వసూలుచేశారు. బహిరంగసభలో జిల్లా లాండ్ రికార్డింగ్ ఆఫీసరు శ్రీ ఆవుల బాలయ్య గారి నరసారెడ్డి పాదుపు ఉద్యమము గురించి మాట్లాడినారు. శ్రీ పాగా పుల్లారెడ్డి తమ ప్రసంగములో స్థానిక హాస్పిటలులో చికిత్స-స్థానిక పోలీసులచేత రక్షణ భద్రతలు లీడవారికి మృగ్యములైనవన్నారు పైరవీకారుల అరాచకాలు అధికమైనవన్నారు. వకీళ్ళు కేసులోని న్యాయాన్యాయాలు చూడకుండా కేవలం ధనమే లక్ష్యముగా ప్రవర్తిస్తున్నారన్నారు.

మంత్రి శ్రీ మందుములవారు తమ డిపార్టుమెంటుకు సంబంధించినపోలీసు శాఖ విషయంలో పైరవీకారుల లెడదకు జవాబిస్తూ యీనాడు మన గోత్రీకులే (అనగా కాంగ్రెసు వారే) పైరవీకారులై నారని మందలించారు. న్యాయవాదుల గురించి జవాబిస్తూ యిప్పటి ఖామ్నూను విధానాలను విడమరచి వివరించి కోర్టు శిక్ష నిర్ణయించే దాక ఒక వ్యక్తిని నేరస్థుడనజాలమని వివరించారు. అభివందనాలతో సభ ముగిసినది.

ఖమ్మంలో అనాథ శరణాలయం

స్థాపనకు తీవ్రకృషి

ఖమ్మం, ఆగస్టు 22

వైరా అంధ్రనికేతన ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు ఇటీవల జరిగినవి.

అధ్యక్షుడు శ్రీ చప్పిడి తిరుపతి. కార్యదర్శి శ్రీ వనిగండ్ల సత్యనారాయణ. కె. రమేశ్ గేమ్సు సెక్రెటరీగ, డ్రామెటిక్ సెక్రెటరీగ శ్రీ పి. పురుషోత్తం సాహిత్య కార్యదర్శి శ్రీ డి. కృష్ణమూర్తి చర్చా కార్యదర్శి శ్రీ డి. ఆదినారాయణ సోషల్ సర్వీసు ప్రతినిధిగా శ్రీ బి. మోహన్ రావులు ఎన్నికయినారు.

ఖమ్మం అనాథ శరణాలయం స్థాపనకు తీవ్రమయిన కృషి జరుపబడుతున్నది. ప్రస్తుతానికి చేర్పించవలసిన యావజ్జీవిత చందా దారులుగా ఈ క్రిందివారు నమోదు అయినారు.

శ్రీయుతులు అనుమోలు వెంకటాద్రి, అర్వపెల్లి బాలకిష్టయ్య, మేళ్ళచెర్వు వెంకటసూర్య లక్ష్మీనరసింహారావు, కందిరాజు యోగానందరావు, పబ్బరాజు రుక్మాంగదరావు, ఇ. నరసింహారావు, ఇ. యోగానందరావు, రాయపుడి వెంకటపిచ్చయ్య, శనగపాటి లక్ష్మీనరసమ్మ, కుంచపర్తి లక్ష్మీనారాయణ, జి. మధుసూదనరావు, వెల్లంపల్లిరామచెంద్రయ్యమల్లికార్జునరావుమలి శెట్టివరదయ్యగారలు

ఇంకా 8 మంది సభ్యులుచేరినారు. ఇంకా విరివిగా చందా దారులను చేర్పించుటకు శ్రీ పబ్బరాజు రుక్మాంగదరావు, వెల్లంపల్లిరామచంద్రయ్య, అనుమోలు వెంకటాద్రి ప్రభృతులు కృషిచేస్తూవున్నారు.

1962 ఎన్నికలకు జనసంఘం తయారీ

జంటనగరాలలో 5 అసెంబ్లీ స్థానాల గెల్పుకు కృషి

హైద్రాబాదు, ఆగస్టు 21

1962 జనరల్ ఎన్నికలలో జంటనగరాలనుండి రాష్ట్ర శాసనసభకు ఐదు స్థానాల గెలుచుటకు కృషిచేయ ఆంధ్రప్రదేశ్ జనసంఘం నిర్ణయించుకున్నది.

దేశంమొత్తంమీద జనసంఘం 250 పార్లమెంటుస్థానాలకు ఆదేసంఖ్యలో రాష్ట్రశాసనసభలకు పోటీచేయగలదు. జనసంఘ అఖిలభారతసమితి త్వరలో హైద్రాబాద్‌లో సమావేశమైనప్పుడు ఈ అంశాన్ని పరిశీలించగలదు. జంటనగరాలలో జనసంఘానికి 5 వేల సభ్యత్వం ఉన్నది.

శార్వరి సం॥ భాద్రపద శు॥ పాడ్యమి
ప 9 ౯8 పూర్ణ పూర్తి
ప ప 1-37 మొ; 3-19 వరకు
(శాలివాహన శకము: 1-8-1882)
1960 ఆగస్టు 28 మంగళవారము

"పులి గూనలఁ దినుచందము గలిగిన సంతటన నిలుచుఁగాక ధనంబుల్ గలుగు నె మీఁదఁ గాపున జలగ దిగిచినట్లు గొనఁగఁ జను నిల సొమ్ముల్".

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఆగస్టు 28
మంగళ వారము

మన రాష్ట్రములో పంటల పరిస్థితి

ఈ సంవత్సరము ఆంధ్రప్రదేశ్‌లో పంటల పరిస్థితి నిరాశాజనకముగా నున్నది. ఆషాఢ శ్రావణ మాసాలు గడచిపోయినవి. తెలంగాణములోను, రాయలసీమలోను అనావృష్టి ఫలితముగా పంటల పరిస్థితి యేమాత్రము బాగుండలేదు. పునాస పంటలు చెడిపోయినవి; వాన కాలపు పరిపంట పరిస్థితి యెంతమాత్రము బాగుండలేదు. కొన్ని ప్రాంతాలలో నాట్లు గూడ పడలేదనితెలియుచున్నది. మొత్తముమీద పునాస ఆరీ పంటలు చెడిపోయినందున, రైతుల ఆశలన్నియును రబ్బీ పంటమీద, తాబీపంటమీద కేంద్రీకృతములై యున్నవి. ఆపంటల పరిస్థితి యెట్లుండునో చూడవలసియున్నది. అయితే, యీపరిస్థితి మన దేశానికి కొత్తదికాదు. అతివృష్టి, అనావృష్టి బాధలు రైతును పీల్చి పిప్పి జేయుచున్నవి. అందుచేత యీ యీతి బాధలనుండి రైతును తప్పించుట కొరకు కృషి జరుగవలసియుండును.

ప్రస్తుతపు పంటల పరిస్థితిని గూర్చి సహజముగా ఆందోళన వెల్లడి చేయబడుచున్నది. ఈ సందర్భమున కొన్ని పత్రికా ప్రకటనలుగూడ జరుగుచున్నవి. ఆందోళన పడుటవలన సాధించదగిన ప్రయోజనము యేమియు లేదు. ఈయాపదనుండి తప్పించుకొను మార్గాలను అన్వేషించి, రైతులకు చేయవలసిన సహాయమును గూర్చి నిర్మాణాత్మకముగా ఆలోచనలు జరుగవలసియుండును. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి గారు యీ సందర్భమున గావించిన ప్రకటన గమనించదగియున్నది. ఈ ప్రకటన వివరాలు పత్రికలలో ప్రకటితమైనవి. నిజామాబాదు మొదలైన ప్రాంతాలకు వెళ్ళి, శ్రీ రామచంద్రారెడ్డిగారు స్వయముగా పరిస్థిని పరిశీలించి వచ్చినారు. నిజామాబాదులోను, ఆదిలాబాదులోను కొన్ని వర్షాలు పడినట్లు వార్తలు చేరుచున్నవి. ఇందువలన పరిస్థితి కొంత బాగుపడగలదని ఆశించవచ్చును. ఏ సందర్భములో నైనప్పటికిని,తగు చర్యలను దీసికొనుటకు ప్రభుత్వము సిద్ధముగా నున్నదని శ్రీరామచంద్రారెడ్డిగారు చేసిన ప్రకటన ప్రజలకు ఆశాజనకముగా నున్నది. వానలు లేవని ఆర్భాటము గావించి ప్రజలలో అలజడిని వ్యాపింపజేసినందువలన, స్వార్థపరులైనవారు ధరలను పెంచు ప్రమాదము గోచరించుచున్నది. అందుచేత నిర్మాణాత్మకముగా రైతులకు, ప్రజలకు జరుగవలసిన సహాయమును గూర్చి ఆలోచించవలసియుండును. జిల్లాలలో నూట డెబ్బదిరెండు సరస ధరల దుకాణాలను తెరచుటకు ప్రభుత్వము సంకల్పించినట్లును, యిందులో తొంబది దుకాణాలు అప్పుడే తెరువబడినట్లును తెలియుచున్నది. నగరములో నూట పదకొండు సరస ధరల దుకాణాలు నిర్వహింప బడుచున్నవి. అందుచేత ప్రభుత్వము యీవిషయమై అప్రమత్తతతో నున్నట్లు వెల్లడియగుచున్నది. ప్రభుత్వము సకాలములో తగు యేర్పాటులను గావించి, పరిస్థితిని అదుపులోనికి తీసుకొని రాగలదని ఆశించుచున్నాము.

ఈ సంవత్సరము జరుగవలసిన సహాయ కార్యక్రమాలతో పాటు కేవలము వర్షాలమీద ఆధారపడి నందువలన, అతివృష్టి అనావృష్టి ఫలితములైన యీతి బాధలనుండి మన రాష్ట్రమును తప్పించుటకు శాశ్వతమైన కృషి జరుగవలసియుండును. ఈ కృషికి మూలాధారము మన నదీ జలాల పూర్తి నినియోగము. కృష్ణా, గోదావరి నదుల నీరును సంపూర్ణముగా ఉపయోగించుకొనినచో ఆంధ్రప్రదేశ్‌లో కరువు కాటకాలకు అవకాశము ఉండజాలదు. అనేక సంవత్సరాల క్రింద విదేశీయుడైన కాటన్ మహాశయుడు, అత్యంత దూరదృష్టితో ప్రారంభించిన పనిని యీనాడు పూర్తి చేయవలసియుండును. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యీసత్యమును గుర్తించి మన నీటిపారుదల ప్రాజక్టుల విషయమై కృషి జేయుచున్నది. సర్వవిధాల వెనుకబడిన తెలంగాణమును సస్యశ్యామలము జేయగల పోచంపాడు ప్రాజక్టు నిర్మాణము తత్క్షణమే ప్రారంభమై సాధ్యమైనంత త్వరగా పూర్తి కావలసియుండును. ఈ పోచంపాడు ప్రాజక్టును రెండవ ప్రణాళికలోనే చేర్పించుటకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు మరియు పబ్లికు వర్కుస మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు జేయుచున్న కృషి ఫలించగలదనియు కేంద్ర ప్రభుత్వము యిందుకు ఆమోదించగలదని ఆశించుచున్నాము. ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల ప్రాజక్టుల మీదనే రాష్ట్ర భవిష్యత్తు, అభ్యుదయము ఆధారపడియున్నవి.

దేశపుఅన్నిప్రాంతాల అభివృద్ధి

ఏకరీతిగా అభివృద్ధి పరచేందుకు

స్పెషల్ వర్కింగ్ గ్రూప్

రైపూర్, ఆగస్టు 22

దేశంలోనివివిధప్రాంతాలను ఏకరీతిన అభివృద్ధి పరచేందుకుగాను ఆయాప్రాంతాలఅవసరాలను వివిధదృక్కోణాలలో పరిశీలించి నివేదించుటకుగాను ప్లానింగ్ కమిషన్ స్పెషల్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పరచుటకు నిర్ణయించినదని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ మన్ నారాయణ ఇక్కడ తెలిపారు.

గ్రేటర్ హైద్రాబాద్ మేయరు శ్రీ వేదప్రకాశ్ అధ్యక్షతన బన్సీలాల్ పేటలో ఆగస్టు 15న జండా వందనముజరుపబడెను స్థానికప్రముఖ కాంగ్రెసు కార్యకర్త సోషల్ వర్కరు శ్రీ సి. హెచ్. ఎల్లయ్య స్వాగతము ఇచ్చిరి. సాయంత్రము జరిపిన అల్పాహార విందులో తిలక్ గ్రంథాలయ కమిటీ తరఫున శ్రీ జి.ఎమ్.స్వామిచే అభినందనలు తెల్పనయినది.

హామర్షెల్డ్ చర్యలకు భద్రతా సంఘం అంగీకారం

తీర్మానామోదం జరుగ లేదు

ఓటమి గ్రహించి తుదిక్షణంలో రష్యా తీర్మానం ఉపసంహరణ

న్యూయార్క్, ఆగస్టు 22

కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబా తీవ్రముగా విమర్శించినప్పటికీకూడా హామర్షెల్డు చర్యలను గట్టిగా అంగీకరిస్తూ యీవేళ ఐక్యరాజ్యసమితి భద్రతాసంఘము నిర్ణయించింది. ఇరువేర్కొంటూ తీర్మానమేమీ ఆమోదింప బడలేదుగాని ఆఖరుక్షణములో ఓడిపోతుందని గ్రహించి రష్యా ప్రతినిధి తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నాడు.

11 రాజ్యాల సభ్యత్వముగల భద్రతాసంఘము భారత కాలమానం ప్రకారము యీ ఉదయము 11-15 లకు హామర్షెల్డుచర్యలను ధ్రువపరుస్తూ నిర్ణయము గైకొన్నది. నిన్న రెండు సార్లుకాక యీవేళ ఒక సారికూడా భద్రతాసంఘము సమావేశమై యీ నిర్ణయము తీసుకోడము జరిగింది.

(నిన్నటి సమావేశాల వివరాలు వేరుగా 3వ పేజీలో ఇవ్వబడినవి-సం॥)

సోవియట్ డిప్యూటీ విదేశాంగ మంత్రి వాసిలీ కుజనెట్సోవ్ కాంగోకు సంప్రదింపుల - పరిశీలక సంఘాన్ని పంపాలంటూ ప్రతిపాదించిన తీర్మానాన్ని చిట్టచివరి క్షణములో తగినబలము లేదని గ్రహించి ఉపసంహరించుకున్నాడు. రష్యా తీర్మానానికి భద్రతాసంఘంలోని మరొక్కటే కమ్యూనిస్టు దేశమైన పోలెండుతప్ప మరేదేశమూ ఓటు చేయదని స్పష్టమైపోయిన తరువాత యీ ఉపసంహరణ జరిగింది.

ఇతర ప్రతినిధులంతా, బ్రిటన్ ప్రతినిధి భద్రతాసంఘములోని ఏకైక ఆఫ్రికా ప్రతినిధి (ట్యునీషియా)తో సహా హామర్షెల్డు చర్యలను బలపరిచారు.

చర్చను ముగింపజేస్తూ భద్రతాసంఘాధ్యక్షుడు ఆర్మాండ్ బెరార్డు (ఫ్రాన్స్) యీచర్చల్లో అనేక దృక్పథాలు వెల్లడించబడ్డాయనీ, దానికి జవాబు లివ్వబడ్డాయనీ వాగ్వాదాలు జరిగాయనీ దీనివల్ల హామర్షెల్డు కోరిన స్పష్టీకరణ ఆయనకు లభించి ఉంటుందనీ అస్పష్టీకరణ కాంగోలో ఆయన కృషికి తోడ్పడగలదనీ అన్నాడు.

భద్రతాసంఘం సమావేశము అంతటితో ముగిసింది. ప్రతినిధులంతా బయటికి వస్తూ యీ సమావేశము ప్రపంచ సంస్థ ఐన ఐక్యరాజ్యసమితికి ఘన విజయాన్ని సాధించి పెట్టిందనీ కనీసము తాత్కాలికముగానైనా కాంగోలోని ప్రమాదకర పరిస్థితి తొలగించిందనీ వ్యాఖ్యానించుకున్నారు.

భద్రతాసంఘం ఎటువంటి తీర్మానమూ చేయకపోవడముద్వారా రష్యా వీటో ప్రమాదాన్నికూడా తప్పించుకున్నట్లయిందని అభిజ్ఞులు పేర్కొన్నారు.

బస్సుల్లోపారవేసుకున్న వస్తువులు

తిరిగి యాజమానులకు అందజేసే పథకం ఆర్. టి. సి. చే అమలు

హైద్రాబాద్, ఆగస్టు 22

మొన్న ఆర్. టి. సి. బస్సులో శ్రీ యాదగిరిరావు (చిక్కడపల్లి) పారవేసుకొన్న ఒక పర్సు, కొన్ని ముఖ్యమైన కాగితాలను చీఫ్ ఇన్స్‌పెక్టరు ఫ్రాన్సిస్, కండక్టరు హమీద్ ఖాన్ యథాతథంగా తెచ్చి తిరిగి ఆయనకు అందజేశారు. బస్సుల్లో మర్చిపోయి, పారవేసుకొన్న వస్తువుల్ని ఎవరివి వారికి అందజేసేపథకం ఒకటి ఇప్పుడు ఆర్. టి. సి. వారు అమలు జరుపుతున్నారు.

మళ్ళీ ఇళ్ల పన్నుల హెచ్చింపు?

రేటుపేయర్ల సంఘం ఆందోళన

విజయవాడ, ఆగస్టు 22

విజయవాడ పట్టణ రేటుపేయర్ల సంఘం సమావేశమై పట్టణంలో నీటి సరఫరాలో యింత వరకూ ఏమంత మార్పు కనిపించటం లేదనీ ఈవిషయములో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఏమిచర్యలు తీసుకున్నది తెలియడం లేదనీ భావించింది.

మున్సిపల్ కౌన్సిల్ వారు విచారించి కొన్ని ఇళ్ళకు తగ్గించిన ఇంటి పన్నును తిరిగి హెచ్చిస్తూ నోటీసులు రూపొందిస్తున్నట్లు తెలియుటచే అట్లు చేయుటతగదని స్పెషల్ ఆఫీసరును కోరారు. ఇంకా పట్టణ పారిశుద్ధ్యము సరిగా లేనందున తగిన ఏర్పాట్లను వెంటనే చేయాలని స్పెషల్ ఆఫీసరును కోరారు. (స్వ.వి)

శ్రీభీమన్న - పైరుపాట

సుఖేలా నికేతన్‌వారి సన్మానం-ప్రదర్శనం

హైద్రాబాద్, ఆగస్టు 22

సుఖేలా నికేతన్ వారు ఆంధ్రయువతీమండలి హాలులో నిన్నసాయంత్రము శ్రీ బోయి భీమన్న వ్రాసిన "పైరు పాట" సంగీత రూపకాన్ని నృత్య ప్రదర్శనం యిచ్చారు. ఈసందర్భంగా వారు రచయితను చందనా గురులతో దుశ్శాలువతో సత్కరించారు.

ఈసభకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు.

డా॥ దివాకర్ల వేంకటావధాని శ్రీ భీమన్న రచనల్లోని పొందికను, శైలిని, వైవిధ్యాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు. "జానపదుని లేఖలు" అనురచనద్వారా వచనవాఙ్మయాన్నికూడా ఆయన రచించారనీ కావ్యాలు, ఖండకావ్యాలు, నాటికా నాటకాలు ఎన్నో ఆయన రచించారనీ ఆయన ప్రతి రచనలో నుండి సౌందర్యోపాసన, ఆనందదృష్టి, సర్వోదయాదర్శము వినిస్పృతమౌతాయనీ డా॥ అవధాని సోదాహరణంగా తెలిపారు. రమణీయమైన మధుర శైలి, ప్రకృతిదర్శనం ఆయన కావ్యాల్లోని విశేషాలన్నారు.

మొదట్లో సుఖేలానికేతన్ అధ్యక్షురాలు కుమారి శకుంతల స్వాగతమిచ్చారు.

తరువాత పైరుపాట సంగీతనృత్యరూపకం ప్రదర్శించ బడింది. దీనికి శ్రీ మోదుకూరి జాన్సన్ ఇచ్చిన సంగీతం శ్రీ నరసింహం సమకూర్చిన నృత్యం వారి శ్రద్ధా నైపుణ్యాలను తెలియబరుస్తూ ఔచ్చాహిక స్థాయినందుకున్నాయి. సంగీతంలోను నృత్యంలోను మరింతవైవిధ్యం, ఔదాత్యం సాధించేందుకు సుఖేలా నికేతన్ వారు మున్ముందు కృషి చేయగలసమర్థులని యీప్రదర్శనం ఋజువు పరిచినది. స్నేహగా కుమారి పద్మరాణి ఉత్తమంగా పాత్రను పోషించారు. శీలగా కుమారి జయశ్రీ నృత్యాన్ని చిలిపిగా రూపొందించడం జరిగింది. శ్రీవత్సగా కుమారి లక్ష్మి సముచిత నటన చూపారు. ఈ పాత్రలకు సంగీతాన్ని కుమారి శారద, కుమారి అహల్య. శ్రీ మోదుకూరి పాడారు.

ఈ సందర్భాన "శ్రీ భీమన్న సన్మానోత్సవ సంచిక"ను కూడా సుఖేలానికేతన్ వారు వెలువరించారు. (మా. వి)

ముగ్గురు పాక్ ఆర్మీ జనరల్స్ రిటైర్‌మెంటు

కరాచి, ఆగస్టు 22

ముగ్గురు పాకిస్తాన్ సైనిక జనరల్‌లు ఇందు ఒకరు గవర్నర్ మిగతా ఇద్దరు పాక్ అధ్యక్ష మంత్రి వర్గ సభ్యులు సైన్యంనుండి రిటైరయినారు.

వీరి పేర్లు జనరల్ ఆజంఖాన్ ప్రస్తుతం తూర్పు పాకిస్తాన్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరలు డబ్ల్యు. ఎ. బుర్కి కార్మిక ఆరోగ్య శాఖల మంత్రి లెఫ్టినెంట్ జనరల్ కె. ఎమ్. షేక్ ఆహార వ్యవసాయ మంత్రి.

వీరి రిటైర్ మెంట్ కారణం వెల్లడించబడలేదు దీనివల్ల వీరి పదవులపై ఎట్టి ప్రభావం పడబోదు.

పాలైబ్యాంకుపై శ్రీ శంకర్ సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

నిన్న ఇక్కడికివచ్చిన కేరళ ఉపముఖ్యమంత్రి ఆర్. వి. శంకర్ పాలైబ్యాంకు వ్యవహారాన్ని గూర్చిప్రధాని నెహ్రూ, హోంమంత్రి పండిత్ పంత్, ఆర్థిక మంత్రి మురార్జి దేశాయిలతో వేర్వేరుగా సంప్రతించారు.

శ్రీ శంకర్ పాలైబ్యాంకు ప్రతినిధులతోను ఢిల్లీలోగల కేరళ ఎం.పి.ల తోను సంప్రతించారు.

దర-పుట షెడ్యూలు అన్నిపత్రికలకూ వర్తింపు

సవరించిన ముసాయిదాప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 22

వార్తాపత్రికల ప్రచురణకర్తల వద్దనుంచీ, ప్రచురణ కర్తల సంఘాలవద్దనుంచీ వ్యాఖ్యలూ, సూచనలూ కోరుతూ, వార్తాపత్రికల (ధర-పుట) చట్టం క్రింద దిన పత్రికలకు 1960 ఏప్రిల్ 21 వ తేదీన ఒకముసాయిదా ఉత్తరువు జారీ చేయబడింది. దానిపై వచ్చిన వ్యాఖ్యలను దృష్టిలో వుంచుకుని, కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వ శాఖ అన్ని దినపత్రికలకూ వర్తించేట్లుగా ఒక సవరించిన ముసాయిదా ధర-పుట షెడ్యూలు ఉత్తరువును యీవాళ ప్రకటించింది.

సవరించిన ముసాయిదా ఉత్తరువు ప్రకారం, యీ షెడ్యూలు 20 నయాపైసలవరకూ ధరగల అన్ని దినపత్రికలకూ వర్తిస్తుంది. అంతేగాక, ఇంతకు భిన్నమైన ధరగలిగి, వారానికొకసారి ఎక్కువ పుటలతో పత్రికను తీసుకువచ్చే వార్తా పత్రికలకు అలాంటి ప్రచురణలకు వేరే షెడ్యూలుఏర్పాటు చేశారు. అంటే దాదాపు అన్ని పత్రికలూ యీ షెడ్యూలుక్రిందికివస్తాయి.

దీనిపై వ్యాఖ్యలు స్వీకరించేందుకు మూడు వారాలపాటు అంటే 1960 సెప్టెంబరు 12వరకూ గడువుఇచ్చారు. ఆతరువాత ఉత్తరువుకు తుదిమెరుగులు దిద్ది అమలుజరుపుతారు.

ఈ ముసాయిదా ఉత్తరువు ప్రతులు దిన పత్రికలకూ, ప్రచురణ కర్తల సంఘాలకూ పంపారు. ప్రచురణకర్తల అభ్యర్థనపై, ప్రెస్ ఇన్‌ఫర్మేషను బ్యూరో కార్యాలయాల వద్ద నుంచి యీ ఉత్తరువు ప్రతులను అందజేసేందుకు కూడా యేర్పాట్లు చేశారు.

తుంగభద్ర దిగువ కాల్వలో జలాభావం

కాటక పరిస్థితుల చర్చకు కర్నూలు జిల్లా పరిషత్తు అత్యవసర సమావేశం

కర్నూలు, ఆగస్టు 22

వర్షాలులేక ఏర్పడిన కాటక పరిస్థితిని గురించి పరిశీలించడానికై కర్నూలు జిల్లా పరిషత్తు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయబడుతున్నట్లు పరిషత్తుఅధ్యక్షుడు శ్రీవిజయ భాస్కర రెడ్డి నేడు ప్రకటించారు. ప్రజల పరిస్థితి మరీవిషమించకముందే భారీ యెత్తున సహాయతా చర్యలు గైకొనాలని ఆయన కోరారు

పైర్లు ఇప్పటికే దెబ్బతిన్నాయనీ, కొన్ని చోటాల్లో వేరుసెనగ వేశారు గాని మళ్ళీ మరోపైరేదైనా వెయ్యడానికి భూములు తిరగదున్నుతున్నారటకూడా. తుంగభద్ర దిగువ కాలువలోకూడ నీరు లేనందున ఆయకట్టు దెబ్బతిన్నదనీ పశుగ్రాసం, మంచినీరు కూడా లభ్యంకావడం లేదనీ కూడా శ్రీ విజయభాస్కర రెడ్డి అన్నారు.

సహాయతా చర్యలకై తానుప్రభుత్వంతో ప్రయత్నిస్తానని ఆయన అన్నారు.

48 అంగుళాలవర్షం పడేచోట ఈయేడు 5 ఇంచుల వర్షం!

పరిగి తాలూకా నుండి క్షామవార్తలు

పరిగి, ఆగస్టు 22

పరిగి తాలూకాకు సంబంధించిన 147 గ్రామములలో ఈ సంవత్సరం వర్షములులేక కాటకం ఏర్పడుతున్నది. ఈ తాలూకాకు ప్రతి సంవత్సరం 47, 48 ఇంచుల వర్షము కురియుచుండెను. ఇప్పుడు 4, 5 ఇంచుల వర్షం కన్న ఎక్కువలేదు. కాలమును నమ్మి మెట్టపైరు విత్తనాలు మాగాణి విత్తనాలు భూములలోవేసి రైతులు కలవరపడుతున్నారు. పశువులకు కూడ పచ్చిక లేక చాలా దురవస్థలో వున్నవి. తాలూకా అధికార్లు, తహశీల్దారు నాయబు తహశీల్దార్లు, గిర్దావర్లు గ్రామాలపై చెలరేగి తక్కావీ వసూలు మొదలు పెట్టారు.

ప్రస్తుత పరిస్థితులను అనుసరించి కనీసం 4మాసములగడువుతో వసూలు చేయించిన బాగుండునని తాలూకా ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మార్కెటింగు సొసైటీద్వారా పంపిణీ ఒక సర్కిల్ పరియాకు కనీసము 8ఫీట్ గ్రేను పావులు 82 మాసములపై ఏర్పాటు చేయించిన బాగుండునని కూడా సూచించబడుతున్నది.

హైద్రాబాదు (పశ్చిమ) తాలూకాలోని గ్రామములందు కూడా వర్షములేక పశువులు మేతకు గడ్డిలేని కారణముగా మాడిపోతున్నవి. పరాధారపైరులన్నీ సర్వనాశనము అయినవి. చెర్వుల క్రింద వేసవిశాలములో మిగిలిన నీళ్ళతో వరినాట్లు వేయబడినవి. నిల్వయున్న నీరు ఖాళీఅయిన కారణముగా యీ వరినాట్లు కూడ నాశనమై బీదరైతులు అప్పులకు గురి అయినారు.

పోలీసు స్టేషన్‌లోనే త్రాగుడు!

బొంబాయిలో నలుగురి అరెస్టు

బొంబాయి, ఆగస్టు 22

మహారాష్ట్ర మద్యనిషేధ నిరోధక శాఖ సిబ్బంది నిన్న బొంబాయిలోని సెంట్రల్ రైల్వే పోలీసు స్టేషన్‌లో ప్రవేశించి అక్కడ మద్యం సేవిస్తున్న నలుగురు పోలీసుల్ని అరెస్టుచేసింది.

ఈ పోలీసులు స్టేషన్‌లోని ఒక గదిలోకూర్చొని త్రాగుతున్నట్లుతెలిసి మద్యనిషేధ శాఖ సిబ్బంది అక్కడికి పోగా వారు పారిపోవడానికి ప్రయత్నించారు. కాని యీ సిబ్బంది వారిని స్టేషన్ ఆవరణలోనే పట్టుకొని అసుపత్రికి తీసుకువెళ్ళి పరీక్షింప జేసింది. వారుత్రాగినట్లుగా డాక్టర్లు తెలిపారు.

దర్యాప్తు సాగుతున్నది.

సంక్షేమ రాజ్యసృష్టికి అనువైనవాతావరణం

ఏర్పాటు చేయడానికిగాను ప్రజల్లోహృదయ పరివర్తనకు కృషిచేయండి

నిర్మాణ కార్యకర్తలకు శ్రీ జయప్రకాశ్ విజ్ఞప్తి

హైద్రాబాద్, ఆగస్టు 22

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేటి ఉదయం బొలారంలో సాంఘిక నిర్మాణ కార్యకర్తల సమావేశములో ప్రసంగిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడే వాతావరణాన్ని సృష్టించడానికి అనువుగా ప్రజలలో హృదయ పరివర్తనను తేవడానికి కృషి చేయాలని ఉద్బోధించారు.

ప్రభుత్వం ఆమోదించిన శాసనాల ద్వారా సాధించశక్యంగాని సాంఘిక సంస్కరణలు ఆర్థిక పునరుజ్జీవనానికి కార్యకర్తలు ప్రయత్నించాలన్నారు. సేవా త్యాగభావాల్ని అలవర్చుకొని అందరి సంక్షేమానికి కృషిచేయడానికి ప్రజలు ముందుకు రావాలన్నారు.

మాజీమంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే (ఎం ఎల్ ఏ) అధ్యక్షతవహిస్తూ పశ్చిమదేశాలలో ఉన్నట్లు ప్రాతినిధ్య పూర్వక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొనే అవకాశాల్ని పరిశీలించాలన్నారు. పశ్చిమ దేశాలలోని రాజకీయ సమానత్వం మనదేశంలోనిసమానత్వానికి భిన్నముగాఉందనిఅన్నారు. సాంఘిక, ఆర్థికరంగాలలోగలవ్యత్యాసాల్ని నిర్మూలించడానికి మన రాజకీయ సమానత్వాన్ని వినియోగించుకుంటేగాని ప్రజలకు మేలులేమనియ అన్నారు.

శ్రీ జయప్రకాశ్ తనప్రసంగంలో కాంగ్రెసు తన రాజకీయపాత్రను విరమించుకొని నిర్మాణకార్యకలాపాల్ని స్వీకరించాలని సూచిస్తూ, తన హత్య జరిగేముందు రోజున గాంధీజీ ఎ.ఐ.సి.సి. కి ఒక తీర్మానాన్ని తయారు చేసిన విషయాన్ని శ్రీ జయప్రకాశ్ ప్రస్తావించారు రాజకీయ చర్చలవల్ల సాధ్యంకాని ఆర్థికపునర్నిర్మాణకార్యక్రమం చాలఉందనే ఆశయముతోనే గాంధీజీ అలా చేశారు.

స్వాతంత్ర్యానంతరం కాంగ్రెసువాదులు, సాంఘిక కార్యకర్తలలోను తృప్తి ఎక్కువయినదనీ, సాంఘిక, ఆర్థిక సంక్షేమం ప్రభుత్వ బాధ్యతలని వారు భావించారనీ శ్రీ జయప్రకాశ్ అన్నారు. అంతలో వినోబాభావే ముందుకువచ్చి సమాజాభివృద్ధికొంత విరామమివ్వండి అని అర్థించారు. జీవితావసరాలు లేక బాధపడే యితర ప్రజలకొరకు త్యాగం, సమాజజీవనం అలవర్చుకోవాలనేదే వినోబాజీమూల లక్ష్యం. సమష్టి యాజమాన్యంగురించి ప్రజలు ఆలోచించడానికి భూదానం అవకాశమిస్తుంది. తరువాత భూదాన నాయకుడు గ్రామదానం, సంపత్తిదానం, ఇతర కార్యక్రమాల్ని చేపట్టారు.

మొత్తం ఆర్థిక, సాంఘికవిధానాల పునర్నిర్మాణానికి విస్తృతకృషి జరిగితేగాని తీర్మానాలవలన ప్రజల పరిస్థితులలోమార్పురాదని ఆయనన్నారు

విద్య, ఆరోగ్యం, ఉద్యోగ కల్పన వంటి సాంఘికసేవలకు వాలంటరీసంస్థలు ఏర్పడాలన్నారు. సమాజసభ్యుల ద్వారా కమ్యూనిటీ నిధిని ఏర్పాటు చేయాలి. అనేక గ్రామదాన గ్రామాలలో ఈప్రయోగం విజయవంతమైనదన్నారు. నిర్మాణకృషిని చేపట్టవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు

అంతకుముందు ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పరమ్మల్ జైన్ స్వాగతోపన్యాసమిస్తూ సాధనమందిర్ కార్యకలాపాల్ని వివరించారు. స్వాతంత్ర్యము వచ్చి 13 సంవత్సరాలయినా సామాన్య ప్రజలకు యింకా ప్రయోజనాలు కలుగలేదన్నారు. తమకృషికి శ్రీ జయప్రకాశ్ ఆశీర్వాదం అవసరమన్నారు.

సర్వేయర్సు కోర్సు వారి సమ్మె

హైద్రాబాద్, ఆగస్టు 22

నేడు సోమవారం (22 వ తేదీ) ఉదయం 9-30 నుండి సర్వేయర్సు కోర్సు వారు సమ్మె ప్రారంభించారు. వారి కోర్సు ప్రభుత్వం ఆమోదించనందుకు దాన్ని ఆమోదించవలసిందిగా స

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం, ఆగస్టు 24

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ6-40 భక్తిరంజని, 7-00 తె-వా 7-15 ఎమ్. సీతారామానుజాచారి: వట్టం సుబ్రహ్మణ్యఅయ్యర్ కృతులు 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ: రాగ్ కల్యాణ్ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 మహిళాసమాజం, ఈరోజుల్లో ఇదంత కష్టమైన పనిగాదు: తాహతుకు తగిన యిల్లు, ప్రసంగము, పెళ్ళిపాటలు, మాటామంతీ, అమ్మ-పాప, మంగళవా 1-30 లయ విన్యాసం: నిలయవిద్వాంసులు, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీతం 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు(ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ముషాయిరా, ఉర్దూకవిసమ్మేళనము, సుగమ్ సంగీత్ 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్, హిందీలోకృష్ణసాహిత్యము: నవీన హిందీ సాహిత్యములో ప్రసంగము, పి. సీతారామారావు 7-30 "రేడియో వార్తావాహిని" 7-40 విరామ సంగీతం 7-45 జంట నగరాల చుట్టూగల పిక్నిక్ స్థలాలు,ప్రసంగము. ఎన్. కేశవస్వామి 7-55 విరామ సంగీతం 8-00 మద్రాస్ బి వలె 8-30 బి. శివరావు, ఆంగ్ల ప్రసంగం 8-40 విరామ సంగీతం 8-45 మానిక్ వర్మ: ఖయాల్ పూర్వి 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 ఎమ్ సీతారామానుజాచారి 10-00 మానిక్ వర్మ: ఖయాల్ మరువి హాగ్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.08 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 ఎ. కె.సి. నటరాజన్: క్లారినెట్ 2-20 ఎం. సీతారామానుజాచారి 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, రావమ్మా గంగా భవానీ కాయధాన్యముల అధికోత్పత్తి ప్రసంగము, ఫిల్మ్ రికార్డు, విఖ్యాత పరిశోధకులు: రైట్ సోదరులు, ప్రసంగము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె.వా. 7-15 గ్రామస్థులకార్యక్రమము, విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు 7-30 హైద్రాబాద్ ఎవలె, 9-00 ఆం వా. 9-15"నివేదన" సంగీత నాటికాగీతాలు 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, దేశభక్తిగేయం 6-40 భక్తి రంజని, (హైదరాబాద్ నుండి రిలే). 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా. 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము ,విశేషాలు, కూరంమ్మేవానితో పరిచయం, ఫిల్మ్ రికార్డులు 1-00 మహిళాసమాజం హైదరాబాదు నుండి రిలే, 1-30 కె లక్ష్మీనారాయణశాస్త్రి:వయొలిన్ 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 క్లారినెట్: నిలయ విద్వాంసుడు 3-45 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాద్ నుండి రిలే), 4-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15గ్రామస్థులకార్యక్రమం, 7-30 రేడియోవార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే), 7-40 లలిత సంగీతం: వై. ఫణిభూషణాచారి 8-00 మద్రాస్ బివలె 8-30 ఎ.ఐ.ఆర్. వాద్యబృందము 9.00 ఆం-వా, 9-15 లలితసంగీతం: వై. ఫణిభూషణాచారి 9-3 ఢిల్లీనుండిరిలే, 9-50 కె. లక్ష్మీనారాయణశాస్త్రి: వయొలిన్ 10 30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

4 వ సంయుక్త వారము.
శ్రీకృష్ణసాయి ఫిలిమ్స్ వారి
వీరజగడు (తెలుగు)
కమల్
హైద్రాబాద్.
చిత్రా
సికింద్రాబాద్
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు లక్ష్మీ - వరంగల్.
26-8-60 నుండి:
భారత్ - మహబూబ్‌నగర్.
తీరంధాజ్ - కరీంనగర్.
తదుపరి మార్పు:
ప్రభాత్ - నిజామాబాద్.
నవాబ్ - ఖమ్మం.
—పూర్ణా విడుదల.

8 వ సంయుక్త వారము
కడుపుబ్బ నవ్వించు కమ్మని హాస్యరస చిత్రము.
భార్గవీ ఫిలిమ్స్
దేవాంతకుడు
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, యస్. వి. రంగారావు, కృష్ణకుమారి.
దర్శకత్వం: సి. పుల్లయ్య.
దీపక్
హైద్రాబాద్
మినర్వా
సికింద్రాబాద్
ఆటలు : 6-00, 9-30 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్
మరియుమార్కండేయ-వరంగల్
అశోక్ - నిజామాబాద్.
—ఈస్టు ఇండియా రిలీజ్.

రాజాజీ హత్యాప్రయత్నం కేసు

నేరస్తునికి 7 సంవత్సరాలకఠినశిక్ష

మద్రాసు, ఆగస్టు 22

స్వతంత్ర పార్టీనాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారిని హత్యచేయడానికి ప్రయత్నించాడన్న నేరముపై విచారించబడిన వనగముడి అనునారాయణన్‌కు మద్రాసు అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ పి. లక్ష్మణన్ 7 సంవత్సరాల కఠినశిక్ష విధించారు. ఈ హత్యాప్రయత్నము ఏప్రిల్ 17 న మెరినాబీచ్‌లో జరిగింది.

కాంగోలో ఉన్న సమితిసేన

దాగ్ హామర్షెల్డు వివరణ

న్యూయార్క్, ఆగస్టు 22

కాంగోలోని ఐక్యరాజ్యసమితి సేనతో కలిసి పదిదేశాలకు చెందిన 14491మంది సైనికులు పనిచేస్తున్నట్లు సమితి ఉన్నత కార్యదర్శి దాగ్ హామర్షెల్డు తెలిపాడు.

మరో 520మంది నేడోరేపో ఐక్య అరబ్ రిపబ్లిక్ నుండి రాగలరనీ ఇండోనీషియా ఒక దళాన్ని పంపదలిచిందనీ కూడా ఆయన చెప్పారు. ఒకటిరెండు రోజుల్లో ట్యూనీషియా దళాలు కూడా రానున్నాయట.

లేఖావళి

హయిద్రాబాదు రేడియో నాటకశాఖ వ్యవహారం

ఆర్యా!

హైద్రాబాదు రేడియో కేంద్రం వారి తెలుగు నాటకశాఖ అవకతవకలకు అంతులేకుండా వున్నది. శాఖవారి అవకతవకలకు నేను చాలా సంవత్సరాలక్రితమే "ఆడిషన్"లో నెగ్గిన రేడియో ఆర్టిస్టును- కాని నాటకశాఖ అధిపతులు ఎన్నడూ కళాకారులందరికి సమానమైన అవకాశాలు యిచ్చిన రికార్డులేదు వారి ఆశిత పక్షపాతంలో గూడుపుఠాణీలో మార్పులేదు. అయిదారు సంవత్సరాలలో నాపలెనే రెండో మూడో ప్రోగ్రాంలు కంటె మించి దొరకనివారు ఎందరో వున్నారు ప్రతి ప్రోగ్రాంలోను ఒక ప్రత్యేకమయిన గ్రూపుకు మాత్రమే అవకాశం దొరుకుతున్నది. గత సంవత్సరం అనగా సంవత్సరం క్రింద ఇదివరకు రేడియో ఆర్టిస్టులుగా వున్న వారందరికి తిరిగి "ఆడిషన్" పెట్టారు. సంవత్సరం గడిచిపోయింది. యీ ఆడిషన్ తతంగం ఫలితాలు ఇప్పటికీ ప్రకటించ బడలేదు. కేవలం కళాకారులను పూల్సుచేయడానికా యీ రభసంతా? ఇట్టి ఆరోపణలురావడంవల్లనే విజయవాడ నాటక శాఖాధిపతిమీద దర్యాప్తు జరుగుతున్నదట. హైద్రాబాదు రేడియోలోకూడా సమయం మించి పోవకముందే అవ్యాయాన్ని దూరం చేస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు

అనిల్‌కుమార్ బి. ఏ.

3-5-719/2

నారాయణగూడ, హైద్రాబాదు

22-8-1960

పంచాయత్‌పత్రిక సక్రమంగా పంపించాలి

ఆర్యా!

హైద్రాబాదునుండి స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ సంపాదకత్వాన వెలువడే "పంచాయత్" మాసపత్రికకు ఇన్‌స్పెక్టర్లు ప్రతి సంవత్సరము తప్పనిసరిగా చందాకట్టిం చుకుంటారు. కాని పత్రిక మాత్రం ఏనెలదానెలకు పంపడం జరుగదు. కొందరికి సంవత్సరము పత్రికలు ఒకేసారి పంపుచున్నాడు. కొందరికి అసలే పంపడంలేదు. సంవత్సరము పత్రికలొకేసారి పంపినచో పత్రికలోవుండే వ్యాసాలుగాని లేక ప్రభుత్వ సర్క్యులర్లుగాని సర్‌పంచ్‌లకు ఎక్కువగా ఉపయోగపడటములేదని భావిస్తున్నాను. ఈనాడు పరిపాలనా వికేంద్రీకరణకు మూలాధారములే పంచాయత్‌లయినప్పుడు ఎప్పటికప్పుడు ప్రభుత్వంనుండి వచ్చు సర్క్యులర్లు ఇతరపంచాయతీల అనుభవాలు ఒకరిపొకరు తెలుసుకోవడం ఎంతయినా అవసరం.

కనుక ఇకముందు పత్రిక ఏనెలదానెలకు వచ్చునట్లు ఏర్పాటు చేసినచో ఉపయోగముగా వుండగలదని భావించుచున్నాను. ఇట్లు

వట్టిమర్తి రాఘవరెడ్డి

సర్‌పంచ్ శివనేనిగూడెం 22-8-60

దుబ్బాక బ్లాకు వ్యవహారాలు

ఆర్యా!

సిద్దిపేట తాలూకాలోని సమితి బ్లాకు దుబ్బాకలో అన్యాయాలకు హద్దులేకుండా పోతున్నది చివరకు వారు డిపార్టుమెంటురూల్స్‌కుకూడా విరుద్ధముగా పోతున్నారట. అదే బ్లాకులోని గ్రామమైన దుంపలపల్లి గ్రామపాఠశాల చప్రాసి కొంతకాలంక్రితము గతించినాడు. పది పదిహేను సంవత్సరాలనుండి ఉద్యోగములో నున్న వారికి ప్రమోషనిచ్చి ఆఖాళీలోనికి పంపుటకు బదులు ఒకరిని నూతముగా తెచ్చి నియమించినారు. సమితి అధ్యక్షులు బి. డి. ఓ. కలిసి ఈ అక్రమాలు చేస్తున్నారని అనుకుంటున్నారు. ఇక మెదకు జిల్లాలో ముఖ్యముగా కొండపాక నాన్‌బ్లాక్ ఏరియాలో ఉపాధ్యాయులు స్వార్థపరులైన పెద్దమనుష్యుల ఆగ్రహానికి గురియై పెక్కుబాధల ననుభవించుచున్నారు. ఇట్లు

ఒక పౌరుడు

దుబ్బాక

బస్సు ఛార్జీల వసూళ్ళలో అక్రమాలు

ఆర్యా!

మన ప్రభుత్వము బస్సు ఛార్జీ మైలుకు 4 నయాపైసాల నుండి 5 నయాపైసాలకుపెంచినందున ప్రయాణీకులకు చాల ఇబ్బందిగా వున్నది. రైలుమార్గాలుగల గ్రామాలకు కాస్త మేలుగావున్నదిగాని బస్సులుమాత్రమే గల ప్రదేశాలలో చాల కష్టపడవలసియున్నది. కర్నూలు నుండి నందికొట్కూరు 18మైళ్లు. 9 మైళ్ళ సమీపంలో గార్గేయపురం కలదు. అటు నందికొట్కూరుకు ఇటు కర్నూలుకు మధ్యలోకలదు. కొంతమంది బస్సు యజమానులు నంది కొట్కూరుకు 94 నయాపైసాలు; మరికొందరు90నయాపైసాలు; మరి నందికొట్కూరు నుండి గార్గేయపురం గ్రామానికి 62 నయాపైసాలు (0- 10- 0)వసూలుచేస్తారు. అందుకు ప్రయాణీకులు వ్యతిరేకిస్తే దానికి సమాధానము 20 మైళ్ళ పైనవే 5 నయాపైసాలు వసూలు చేస్తామన్నారు. కాన ప్రభుత్వము వెంటనే బస్సుయజమానులు సక్రమంగా వసూలు చేయాలని ఉత్తర్వును వేయాలన్నారు.

ఇట్లు

యస్. యం. శివరుద్రయ్య

(అడ్వొకేటు)

నందికొట్కూరు : 22- 8- 1960

డిప్- ఓ- ఎల్, బి-ఓ.ఎల్- డిగ్రీదార్ల దురవస్థ

ఆర్యా!

యూనివర్సిటీ వారు ప్రతిసంవత్సరము డిప్. ఓ. ఎల్. పరీక్షలను ప్రతి సంవత్సరము జరుపుచున్నారు. అవి ప్రాచ్యభాషా పరీక్షలు- తెలుగు, సంస్కృతము, హిందీ మొదలగు పరీక్షల కెక్కువమంది హాజరు అగుచున్నారు. ఈ పరీక్షలయందు ఉత్తీర్ణులయినవారిని తెనుగు, సంస్కృత భాషలు తక్కమరి యేమియు తెలియదని ప్రభుత్వం వారు తొలిసిపుచ్చి ఆయా భాషలందు బి. ఏ. ప్యాసయినవారినే పండితులుగా నియమించు చున్నారు. పాఠ్యప్రణాళికను చూచినచో డిప్. ఓ. యల్. పరీక్షయే ఎం ఏ.కు సమానమనునట్లున్నదనినచో బి. ఓ. ఎల్. విషయమును మనవిచేయ నవసరము లేదుకదా! డిప్. ఓ. ఎల్. పరీక్షలయందు మూడు గ్రూపు లుండును. మొదటిగ్రూపునందు ఇంగ్లీషునుగాని, మరి యేయితర ప్రాంతీయ భాషనయినా తీసికొనినవిరీక్షనివ్వవలయును. ఇంగ్లీషు తీసికొనినవారికి పూర్వము ఇంటర్మీడియేట్‌కుగల పుస్తకములే నిర్ణయింప బడినవి. తెనుగు. సంస్కృతము, ఇంటర్మీడియేట్ విద్యార్థులు చదువవలసిన దానికన్న నెక్కువ వున్నవి. ఇంటర్మీడియేట్ విద్యార్థుల పరిజ్ఞానముకన్న వీరిపరిజ్ఞానముతక్కువ కాదు. సరికదా ఎం. ఏ. వారికున్నంత పరిజ్ఞానముండును. కాని ఓరియంటల్ (ప్రాచ్య) పరీక్షలు ప్యాసయిన వారి పరిస్థితి దుర్భరము. వీరికొక తెనుగు పండిత పదవిఅయిన లభించుటకష్టము. బి. ఓ ఎల్. డిప్-ఓ-ఎల్- పరీక్ష లెన్ని ప్రాచ్యభాషలయందు నిర్వహింపబడుచున్నవో, ఆ భాషలయందు ఎం- ఏ బి. ఏ; పరీక్షలకు వీరికి ప్రవేశము నిచ్చిన యూనివర్సిటీవారున్యాయము కూర్చినవారగుదురు. "మొదటిగ్రూపునందు" "ఇంగ్లీషుప్యాసయిన వారికే" అన్న నియమము నుంచి చేసిన నుబాగుండును- ఆంగ్లము, తెనుగు, సంస్కృతము మున్నగు భాషల యందు ఇంటర్మీడియేట్ పరీక్షకువలసినంత పరిజ్ఞానము కలిగి యుండి, ఇంటర్మీడియేట్ స్థాయిలో అదే యూనివర్సిటీచే నడుపబడుచున్న డిప్. ఓ. ఎల్. పరీక్ష ప్యాసయినప్పుడు బి. ఏ. సెకండియ్యర్ నందు (అదే భాషకు సంబంధించిన) చేర్చికొనిన ఆ నౌచిత్యము కన్పించదు. ఆంధ్రయూనివర్సిటీవారు భాషా ప్రవీణ,విద్యాప్రవీణ ప్యాసైనవారికి ఇంగ్లీషు పేపరు బి- ఏ లో ప్యాసయినచో బి. ఏ. డిగ్రీ నిచ్చుచున్నారు- ఫస్టుగ్రేడ్ తెనుగు పండితులుగా నియమించు చున్నారు- ఈ ఔచిత్యము ఉస్మానియాయూనివర్సిటీవారికి,ప్రభుత్వమువారికి లేకుండుట మాదురదృష్టము. డిప్- ఓ- ఎల్- బి- ఓ- ఎల్- పరీక్షలు ప్యాసయిన వారికి అటు ఉద్యోగములు దొరుకక ఇటు ఉన్నత పరీక్షలకనుమతి లభించకయు. రెంటికిచెడ్డరేవళ్లయి, చదువుకొనిన నిరుద్యోగులసంఖ్యను హెచ్చించుటకు మాత్రము ప్రయోజకులగుచున్నారు- ఇతర విశ్వవిద్యాలయములయు, కొన్ని బోర్డులయు, డిప్లొమా పరీక్షలను ఈ యూనివర్సిటీ ఇంటర్మీడియేట్, బి- ఏ- లకు సమానముగా పరిగణించి ఉన్నత పరీక్షలకనుమతి నిచ్చుచు, తమ డిప్లొమా పరీక్షలను విశ్వవిద్యాలయము వారు మరచుట విచారకరము- ఈ విషయమును యూనివర్సిటీ అధికారులు, దయతో పరిష్కరించుదురనిఆశించుచున్నాము.

ఇట్లు

ప్రాచ్యభాషా విద్యార్థులు

కాంగోతో సంప్రదిస్తూ తీర్మానాల అమలు

భద్రతాసంఘంలో రష్యా తీర్మానం

సోవియట్‌ప్రతినిధికి, హామర్షెల్డుకుమధ్యవాగ్వాదం

న్యూయార్క్, ఆగస్టు 22

భద్రతాసంఘం తీర్మానాలను తుదివరకు అమలు పరచడములో కాంగోలోని ప్రభుత్వంతో సమాలోచిస్తూ కృషిచేసేందుకు ఒకసంప్రతింపుల సంఘాన్ని కాంగోకు పంపించాలని కోరుతూ గతరాత్రి రష్యా ఒకతీర్మానాన్ని భద్రతాసంఘంలో ప్రవేశపెట్టింది.

కాంగో వివాదంలో ఐక్యరాజ్య సమితి తటస్థంగావ్యవహరించాలంటూ రష్యా, కాంగో మినీ ప్రతినిధివర్గాలు కోరుతూ హామర్ షెల్డు విధానాన్ని దుయ్యబట్టగా తనవిధానాన్ని అతడు సమర్థించుకుంటుపక్షంచినతరువాత రష్యా తీర్మానం ప్రవేశపెట్టబడింది. ఈ తీర్మానం కాంగోప్రధాని పాట్రిస్ లుముంబా వాదాన్ని బలపరుస్తున్నది తీర్మానాల అమలు విషయంలో హామర్షెల్డు తనను, తన ప్రభుత్వాన్ని నిర్లక్ష్యము చేస్తున్నాడని కాంగో ప్రధాని ఆరోపించి ఉన్నందున కాంగోలోఉన్న సమితిసేనలకు చెందిన రాజ్యాల ప్రతినిధుల సంఘం ప్రతిరోజూ తీర్మానాల అమలునకు కాంగోప్రభుత్వంతోసంప్రదించాలని రష్యాతీర్మానంలో పేర్కొబడింది.

చర్చలలో హామర్షెల్డు కార్యక్రమాల్ని, చర్యల్ని ఒకేఒక ఆఫ్రికా రాజ్య ప్రతినిధి-ట్యునీషియాప్రతినిధి-మొరాక్కో బలపరిచారు హామర్షెల్డుశ్రద్ధను, విశ్వాసపాత్రతను అతడు ప్రస్తుతించాడు.

కాంగో ప్రతినిధివర్గ నాయకుడు ప్రసంగిస్తూ కాంగోకు ఆఫ్రికా, ఆశియాలలోని తటస్థ రాజ్యాల ప్రతినిధులతో పరిశీలక బృందాన్ని పంపాలని కోరినాడు.

తరువాత హామర్షెల్డుమాట్లాడుతూ యీ వ్యవహారంలో సలహా సంప్రతింపులకు ఒకసంఘంఅవసరమేనని తానూ అంగీకరిస్తున్నానని అయితే రష్యా తీర్మానంలోఉన్నట్లు ఆసంఘం కాంగోలోకాక న్యూయార్క్‌లో ఉండాలని అన్నాడు.

హామర్ షెల్డును విమర్శిస్తూ రష్యా ప్రతినిధి వాసిలీకుజ్నెట్సోవ్ భద్రతాసంఘ తీర్మానాలకు పూర్తి వ్యతిరేకముగా ఆయన ప్రవర్తించాడన్నాడు ఆ తీర్మానాలకు ఆయన చెప్పే అర్థము ఆయన వ్యక్తిగతాభిప్రాయం మాత్రమేనని దానికి న్యాయసంబంధమైన విలువఏమీలేదనీ,దాన్నిశిరసావహించనక్కరలేదనీ కుజ్నెట్సోవ్ పేర్కొన్నాడు.

కాంగోను పునరాక్రమించుకోడానికి నాటోదళాలు కాంగోలో ఉపయోగించబడుతున్నాయని కూడా కుజనెట్సోవ్ ఆరోపించాడు.

హామర్షెల్డు మాటిమాటికిలేచితనపై ఆరోపణలకు జవాబులిస్తూ ప్రసంగించాడు. ఆయన ఇలా అన్నాడు:

"భద్రతాసంఘం తన తీర్మానాల్ని అమలు పరిచేబాధ్యత నాపై ఉంచింది. అమలుపరిచేముందు వాటిని వ్యాఖ్యానించవలసి ఉంటుంది. అయితే నావ్యాఖ్యానం అంగీకరించబడలేదు అందుకని మళ్ళీ భద్రతాసంఘానికి నివేదించాను. ఇదమిత్థమని భద్రతాసంఘం తెలిపితే సరే, లేకుంటే నాఅభిప్రాయం ప్రకారమే నడవాల్సి ఉంటుంది. కాంగోనుండి కెనడాదళాలుఉపసంహరింపబడేవీల్లేదు. ఫ్రెంచిభాషమాట్లాడే కెనడియన్‌లు తప్ప ప్రధానమయిన సిగ్నల్ డ్యూటీలు నిర్వహించేవారు మరెవ్వరూలేరు.

నిన్న రెండుసార్లు సమావేశమైన భద్రతాసంఘం మొత్తం 5 గంటల 22 నిముషాల చర్చలనంతరం వాయిదా పడింది.

వాడవాడలా స్వాతంత్ర్యోత్సవ వేడుకలు

వంకమామిడి

మాగ్రామము అనగా (వంకమామిడి)లో నేడు ఉదయము 15 వ ఆగస్టు సందర్భమున ప్రభాతభేరి ఊరేగింపు జరిపి ఉదయం 8 గంటలకు (1) ఎ. లక్ష్మీనర్సయ్యహాకింపే జండా ఎగురవేయబడెను (2) కె. పాపిరెడ్డి, (3) యన్ రామ్‌రావు ఆగస్టునుగురించి ఉపన్యసించిరి. (4) బి లక్ష్మారెడ్డి ప్రధానోపాధ్యాయులు 15 ఆగస్టు ప్రాముఖ్యము, పాఠశాల ఆవశ్యకతగురించి ఉపన్యసించి వచ్చిన అతిథులకు ధన్యవాద సమర్పణ జరిగెను. తేనీటి విందుతోసమావేశము ముగింపబడెను.

ఫిరోజునగర్

కల్వకుర్తి తాలూకాలో ఫిరోజునగర్ గ్రామమందు ఆగస్టు 15వనాడు గ్రామప్రజలచే నిర్మింపబడిన నూతన పాఠశాల భవనానికి గ్రామ పంచాయతీ అధ్యక్షులైన శ్రీబొల్లమాణిక్యారెడ్డిచే ప్రారంభోత్సవము చేయబడినది స్థానిక దేశముఖ్ శ్రీమందుముల జానకిరామారావుతో పతాకవందనము నొసగబడినది. పాఠశాల విద్యార్థులతో ఆటలు. పాటలు జరుపబడినవి ఆసందర్భములో గ్రామ ప్రజలందరువచ్చి సమావేశాన్ని చాలా వైభవముగా జరిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ రాజయ్య వందన సమర్పణతో కార్యక్రమము ముగిసెను.

రామవరం

భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున ఫెడరేషన్ రామవరం, ఆఫీసు ఆవరణలో ఫెడరేషన్ కొత్తగూడెం బ్రాంచి అధ్యక్షులు, శ్రీ గులాం రసూలు జాతీయ జండాను ఆవిష్కరించిరి. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ నారాయణరెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీ వేముల లక్ష్మీనారాయణ 15 ఆగస్టు ప్రాముఖ్యమును గూర్చి, జాతీయ జండా విలువనుగూర్చి, భారత పౌరుడుగా మన బాధ్యతలను గూర్చి ప్రసంగించిరి

సాయంత్రం 4 గంటలకు తేనీటి విందు అనంతరం కార్యకర్తల సమావేశము శ్రీ నారాయణరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. 200 మంది కార్యకర్తలు సమావేశమునకు హాజరై పలువురు మాట్లాడిరి. బ్రాంచి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. శ్రీనివాసన్ వందన సమర్పణతో సభ ముగిసినది

మోటార్ ప్రమాదంలో ఇద్దరి మృతి

జలంధర్, ఆగస్టు 22

సురానుసి లెవల్ క్రాసింగ్‌వద్ద ఒక పంజాబ్ రోడ్ వేస్ బస్సుతో మూడు గిర్రల మోటార్ శకటం గుద్దుకొని దాని డ్రైవరు ఒక ఎస్. డి. ఓ. మరణించారు.

దీనిలోని ఐదుగురు ప్రయాణికులు గాయపడగా వారు ఇక్కడి ఆస్పత్రిలో చేర్పబడినారు. వీరిలో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది

నీటికోసం సొమ్ము వెచ్చించ కండి!

గోడ్రెజ్ 'చావీ' బార్‌లో ఇతర బార్ సబ్బులకంటె కనీసం 13% తక్కువ నీరు వున్నదని లేబొరేటరీ పరిశోధనలు పూర్తిగా ఋజువు పరచినవి.

గోడ్రెజ్ 'చావీ' బార్‌నే వాడుచున్న తెలివైన గృహిణులు, తాము ఇంతకు ముందు నీటి నిమిత్తం విజంగా వృథా వ్యయము చేయుచున్నట్టి సొమ్ము, బార్ ఒక్కంటికి 20 నయాపైసలు చొప్పున మిగుల్చుకొనుచున్నామని ఇప్పుడు గుర్తించారు.

ప్రతివాది హాజరుకొరకు

నోటీసు

మహారాజశ్రీ మధిర మునసబుగారి కోర్టులో

దావా నెంబరు: 16/1960

పర్సా శ్రీనివాసరావు ... వాది.

వేంపాని అనసూయమ్మ వగైరా ... ప్రతివాదులు.

To,

వేంపాని అనసూయమ్మ భర్త పేరు వెంకయ్య కులం కమ్మవారు, వయస్సు సుమారు 25 సం॥ నివాసము అష్టనగుర్తి, తాలూకా మధిర, జిల్లా ఖమ్మం.

మీకు ఇందుమూలముగ తెలియచేయునదేమనగా వాదియగు పర్సా శ్రీనివాసరావు మీపైపొమ్ము రాబడినిమిత్తం దావాచేసినందువలన సదరు దావాలో ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ మీపై జారీలు కానందువలన మీరు వచ్చే వాయిదా 5-9-60 తేదీన ఉదయం గం॥ 11-00 లకు స్వయముగానాని, వకీలు ద్వారానాని పై కోర్టులో హాజరై జవాబు చెప్పుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారింపబడి దావా తీర్మానింప బడును.

ది 13-8-60 తేదీన నాసంతకముతోనూ కోర్టుసీలుతోను జారీకాబడినది.

మా వద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మిసైజు 187 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవింద రామాయణము
సీతావియోగము (ఉత్తరాకాండ)
(డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమేనీ హాంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మిసైజు 811 పేజీలు (పోస్టేజీవేరే) } రూ. 2-00

మేనేజరు

గోలకొండ పత్రిక

లకీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి
గగుర్పాటు చెందించు అద్భుత సన్నివేశముల చిత్రించిన ఉత్తమ చిత్రము.
ముకుల్ పిక్చర్స్ సమర్పించు ఆర్. ఎల్. సూరీస్
"సూపర్ మాన్"
తా॥ నిరూపరాయ్, జైరాజ్, నీత, తివారి, రేణుమాకర్, హెలెన్,
(సూపర్ డాగ్ అండ్ గుఱ్ఱము).
జమ్‌ఖుడ్‌మహల్
హైద్రాబాదు.
నేడు 8 ఆటలు:
3-30, 6-30, 9-30 గం॥
రాజేశ్వర్
సికింద్రాబాదు.
నేడు 2 ఆటలు:
6-30, 9-30గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.
(కాంప్లిమెంటరీలు చెల్లనేరవు)
(Trupix)
—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

పాలెమువంతెన పునర్నిర్మాణం అవసరం

ఆర్యా!

నిజామాబాదు జిల్లాలోని దానుకల్లు, మోర్తాడుల మధ్య పాలెము ఏరుఉన్నది. దీనిపై వంతెన చాలకొద్ది ఎత్తుమాత్రమే ఉన్నది వర్షాకాలములో దానిపైనుండి రమారమి 4.5అడుగులనీరు ప్రవహించును. వర్షాకాలపు దినములలో మూడునెలలవరకు ఆర్. టి. సి. బస్సులో నిజామాబాదు, కరీంనగరమునుండి పాలెమువరకు ప్రయాణముచేసి అక్కడదిగి, ఏరును కాలినడకనుదాటి మరల ఇంకొక బస్సు ఎక్కవలసి వచ్చుచున్నది. ఈ ఏరు దాటునప్పుడు ప్రాణాలు అరిచేతులలో పెట్టుకొని దాటవలసివస్తున్నది, తపాలా బట్వాడాఆలస్యమవుతున్నది. వ్యాపారపు రాకపోకలకు అటంకాలు కలుగుచున్నవి.

ఈ వంతెనను ఆంధ్రప్రదేశ్ మంత్రులంతా చూచి యే యున్నారు. దీన్నిగురించి ఎన్నియో మెమొరాండాలుగూడ మంత్రులకు సమర్పింపబడెను. కొద్దిమాసములక్రితమే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుమంత్రిశ్రీఅల్లూరి సత్యనారాయణరాజును. బొంబాయిలో ఎం. ఎల్. ఏ. హాస్టల్‌లో శ్రీ బాసనారాయణ కలిసి, వారికి ఈ వంతెను గురించి. పెద్దపల్లినుండి నిజామాబాదు రైలుమార్గము వ్యవసాయ విశ్వవిద్యాలయము నిజామాబాదులో లేక కరీంనగరములో నెలకొల్పాలని ఒక మెమొరాండము సమర్పించెను. మాయందుదయచేసిఆంధ్రప్రభుత్వము ఈ పాలెము ఏరువంతెన పునర్నిర్మాణాంశమును వచ్చే బడ్జెట్‌లో చేర్చగలరని ప్రార్థించుచున్నాను. ఇట్లు

ఎ. రాజలింగము

కోరుట్ల | 22- 8- 1960

ప్రకటన

నా భర్త అగు రెబ్బ పెంటయ్య సుమారు అయిదు సంవత్సరములనుండి నన్ను యేలుటలేదు. నా మనోవర్తి కోరకు యెట్టి యేర్పాటు చేయకపోవుటచే నా అన్నగారి వద్ద యుంటిని. ఈ కాలములో రూపాయిలు 1200 లు ఋణమైనది. కావున ఋణపడిన యీ మొత్తం చెల్లించి నన్ను తీసుకొని వెళ్ళవలసినది. తుదిమారు కోరుచున్నాను నేటి నుండి 6 దినములలోగా వచ్చి తీసుకొని వెళ్ళనిచో రెండవ వివాహము చేసుకోగలను. ఆ తర్వాత వారికి నాపై యెట్టిహక్కులుండబోవు.

ఇట్లు

రుక్మబాయి విజయలక్ష్మి

[Nima]

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయునదేమనగా నన్ను మా తండ్రి మరియు తమ్ముడు కలిసి 8వ అగస్టునాడు విభాగముచేసి ఇల్లు, బంగారము, వెండి, ఇత్తడి పంపకముచేసి దుకాణము కొరకు తకరారు పెట్టినందున తప్పనిసరి అగువరకు బిల్లబాల్ రాజేశం వద్ద తాళపుచేతులు వుంచితిమి. సదరు జాయిదాదుపై దుకాణంపైన వారితో పాటు నాకుగూడ హక్కు ఉన్నందున నాకు తెలియనిది యెవరైనను కొనకూడదు కొన్నను బాధ్యత్ కాగలదు.

ఇట్లు

శివ్వా ఆనందయ్య

వల్లు పాపయ్య

నివాసము: సిద్దిపేట.

తెరపైకి తేబడిన చిత్రాలన్నిటికంటె మహత్తరమైన ప్రదర్శనం.

కె. ఆసిఫ్స్

మొగల్-ఎ-ఆజం

సంగీతం: నౌషాద్.

ఇప్పుడు ప్రదర్శించబడుచున్నది.

ప్యాలెస్ హైద్రాబాదు రోజూ 3 ఆటలు: 9-0, 6-30, 9-45 గం॥

ప్యారడైజ్ సికింద్రాబాదు రోజూ 2 ఆటలు: 6-30 మరియు 9-45 గం॥

సూచన: స్త్రీలకు ప్రత్యేక యేర్పాట్లు ప్యారడైజ్‌లో (సికింద్రాబాద్) గలవు.

(Bahar) —జె మినీ విడుదల.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయాపైసలు

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,

గోలకొండ పత్రిక.

Edted Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Printing Press Hyderabad A. P.

జిల్లా గ్రంథాలయ కార్యకర్తల సమావేశము

జడ్‌చర్ల, ఆగస్టు 22

స్థానిక శ్రీ జవహర్ గ్రంథాలయములో మహబూబునగరం జిల్లా గ్రంథాలయ కార్యకర్తల సమావేశము ఇటీవల జరుపబడినది. ఎన్నికల కార్యక్రమమునకు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షత వహించిరి. జిల్లా గ్రంథాలయ సంఘమునకు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినవారు వీరు. అధ్యక్షులు: ఏగూరు చిన్నప్ప ఎం.ఎల్.ఏ, ఉపాధ్యక్షులు: కిషన్ రావు (మక్తల్), కార్యదర్శి: లింగమూర్తి (మరికల్లు), సహాయ కార్యదర్శి: బి.జంగయ్య (జడ్‌చర్ల), కోశాధ్యక్షుడు: సుదర్శనరావు (షాద్‌నగర్), 6 గురు కార్యవర్గ సభ్యులు. సాయంత్రం బహిరంగ సమావేశము జరుపబడినది. ఈ సమావేశమునకు శ్రీ కొత్త కేశవులు (పంచాయతి సమితి అధ్యక్షులు) అధ్యక్షత వహించిరి. శ్రీ ఏగూరు చిన్నప్ప (ఎం.ఎల్.ఏ), శ్రీ పాతూరు నాగభూషణం (ఆంధ్రప్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి), శ్రీ కొమ్మ సీతారామయ్య, శ్రీ ఎం. ఎస్. రాజలింగం ఎం.ఎల్.ఏ, శ్రీ కోదాటి నారాయణరావు (ఆంధ్రప్రదేశ గ్రంథాలయ సంఘ అధ్యక్షులు) ఉపన్యసించిరి.

.....

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, ఆగస్టు 23

బంగారం	182-4-0
ఆర్నోక్ చీఫ్	182-8-0
సవరన్	89-0-0
వెండి 100 తు॥	223-0-0
చిల్లర	2-4-0

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు	ఆగస్టు 22
ప్రారంభం	30 95
ముగింపు	31 02

చాలకాలం ఇంగ్లీషును నిలిపే ప్రయత్నం

ఢిల్లీలోని పెద్దలు చేస్తున్నారని విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు వివరణ

హైద్రాబాద్, ఆగస్టు 22

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు నేడిక్కడబద్రూకా కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవంచేస్తూ ఇంగ్లీషు విజ్ఞాన ఖని అనీ భారత విద్యార్థులకది చాల ముఖ్యమైన భాషఅనీ అన్నారు.

కేంద్ర ప్రభుత్వంతో సంబంధించిన పెద్దలు సాధ్యమయినంత ఎక్కువ కాలం దేశంలో యింగ్లీషును నిలిపివేయాలనే ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

ఇంగ్లీషుకు అంతర్జాతీయ ప్రాముఖ్యం కలదనీ, ప్రపంచ వ్యవహారాల్ని గ్రహించడానికి విద్యార్థి ఆ భాషను అవగాహన చేసుకోవాలనీ ఆయన అన్నారు.

కళాశాలలలో విద్యార్థుల కార్యకలాపాల్ని ప్రస్తావించి వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపాలన్నారు.

అన్ని కళాశాలల విద్యార్థి సంఘాలకు ఒకనియమావళిని రూపొందించాలనే ప్రిన్సిపాల్ శ్రీ అనంతరాం సూచనను ప్రస్తావించి విద్యార్థి ప్రతినిధులుపరిపాలకుల సమష్టిసమావేశాన్ని డి. పి. ఐ. ఏర్పాటు చేయవచ్చునని అన్నారు. అప్పుడా నియమావళి రూపొందించబడుతుందనీ, దాన్ని వివిధ కళాశాలలు అమలు జరుపవచ్చుననీ అన్నారు.

శ్రీ అనంతరాం స్వాగతంచెప్పారు విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ వి. మధుసూదనరావు నివేదికనుచదివారు కార్యదర్శి శ్రీ జగదీశ్వర్ వందన సమర్పణం గావించారు.

(ఎ. ఎన్. ఎస్)

జ్యోతిర్వేద సంసత్ పంచదశ సమావేశము

సికింద్రాబాద్ ఆగస్టు 22

మైలారు గడ్డలోని శ్రీ డి. వి. దీక్షితులు భవనమున జ్యోతిర్వేద సంసత్ వారి పంచదశసమావేశము శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి అధ్యక్షతన 21 వ తేదీన జరుపబడినది. ఈ సమావేశమున దృక్సిద్ధాంత పద్ధతి, సామాన్య పద్ధతి పంచాంగ గణిత విషయమును విమర్శించుచూ అనేకమంది జ్యోతిస్సిద్ధాంత పండితులుపంపిననమాధానములను విమర్శించుట కేర్పడిన ఉపసంఘమువారు. (శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి, శ్రీ అనుముల రామనాథశాస్త్రి, శ్రీ కేరళ సుబ్రహ్మణ్య శాస్త్రి, శ్రీ వి. మాధవశర్మ సిద్ధాంతి, శ్రీ డి.వి.దీక్షితులు) సమాధానముల నన్నింటిని చర్చించి సారాంశభూతముగా తేల్చిన విషయము. (1) దృక్పద్ధతిశాస్త్రీయమగుసిద్ధాంతపద్ధతి ఇదియే సనాతన పద్ధతి; (2) ఉజ్జాయింపుగా వేసెడి లెక్కలతో గూడిన సామాన్య పంచాంగములు విరివిగా వ్యాప్తిలో నున్నను ఇది ప్రాచీన సిద్ధాంత సంప్రదాయ శాస్త్రములకు భిన్నముగా నున్నవి. కాబట్టి సర్వజనులును దృక్సిద్ధాంత గణితపంచాంగములనే ప్రమాణముగా గ్రహించగలరని తీర్మానించి చెప్పిరి. (ప్ర. వి.)

.....

హబూబ్‌నగర్ తాలూకా యువజన కాంగ్రెసు ఎన్నికలు

మహబూబ్‌నగర్, ఆగస్టు 22

శ్రీ కొత్తకేశవులు (తాలూకారిటర్నింగ్ ఆఫీసర్) అధ్యక్షతన తాలూకా యువజన కాంగ్రెసు కార్యవర్గం ఎన్నికలు జరిగి దిగువ వారెన్నికైనారు:

ప్రధాన కార్యదర్శి బి, జంగయ్య, కార్యదర్శులు పృథ్వీపాల్ రెడ్డి, మేఘ్‌నాథ్ (విద్యార్థి) జిల్లా కాంగ్రెసు ప్రతినిధులు చెవర్తి వీరయ్యగుప్త, జి. వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు: చిగుళ్ళపల్లి రంగయ్యగుప్త, గుబ్బాలింగయ్యగుప్త, నందం కృష్ణమూర్తి, ఇ. సుదర్శన్‌గుప్త, గుడుపల్లి నర్సింహులుగుప్త, పోలకృష్ణయ్యగుప్త.

మంచిర్యాల బాలానంద సంఘ సమావేశము

మంచిర్యాల, ఆగస్టు 22

మంచిర్యాల బాలానంద సంఘ సర్వసభ్య సమావేశము యీ మధ్య సంగీత పాఠశాలలో శ్రీ ఎస్. ఎల్. కాంతం (మునిసిపల్ ప్రసిడెంట్) అధ్యక్షతన జరిగినది. ఒక సంవత్సరము నుండి నడుపబడుచున్న బాలానందసంఘం, ఆంధ్రప్రదేశ్ బాలానందసంఘానికి అనుబంధం చేయాలనియూ సభ్యులచే రేడియో ప్రోగ్రాములు ఇప్పించుటకు కృషిసలుపాలని తీర్మానించిరి.

ఢిల్లీ ఆంధ్రసంఘ రజతోత్సవములు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

ఢిల్లీలోని ఆంధ్రులు త్వరలోనే వారి రజతోత్సవములు వైభవముగా జరుపుకొనగలరు. పాతిక మందితో 1935లో ఆరంభమైన ఆంధ్ర సంఘము ఈనాడు వెయ్యిమంది సభ్యులతో శాఖోపశాఖలతో అలరారుచున్నది. హస్తినాపురమున వెలసిన ఈ ఆంధ్ర సంఘము కేవలము ఆంధ్రుల నందరిని ఒక చోట కూర్చుటయేకాక కేంద్ర అధికార, అనధికారుల ఔత్తరాహుల ఆదర అభిమానములను తమ సాంస్కృతిక వికాస విహారములతో ఆకర్షించి వారిని ముగ్ధులను చేయుచున్నది. పాతఢిల్లీ, దక్షిణఢిల్లీ, వినయ నగరం, కరోల్ బాగ్, క్రొత్త ఢిల్లీలను శాఖలతోను సాహిత్య, నాటక, బాలానంద ఉపశాఖలతోను విరాజిల్లు చున్నది. ఈ సంఘమునకు మొదటి అధ్యక్షురాలుగా శ్రీ మతి లక్ష్మీరఘురామ్ అనుభవ కార్యసాధనాదురిణతోనూ, అకుంఠిత కృషి ఫలితముగాను ఈ నెల 27, 28 తేదీలలో ఆంధ్ర సంఘము తన రజతోత్సవమును మహావైభవముగా జరుపుకొనునున్నది.

శనివారము 27వ తేదీ సాయంకాలము రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాద్ ఈ రజతోత్సవములను ఆరంభించుతారాయి. ఆంధ్రసంఘము వ్యవస్థాపకులలో ఒక్కరైన శ్రీ ఆచార్యరంగా అధ్యక్షత వహించగలరు. తరువాత చిరంజీవి రాణి (రాజమండ్రి) నాట్యము సింహమువార్టీ రాణీ రుద్రమ బుర్రకథ, హాస్యనటుడు శ్రీ రమణారెడ్డి మ్యూజిక్ కార్యక్రమములుండును.

మరునాడు ఉదయం ఆంధ్ర స్కూలులో ప్రవాస ఆంధ్రుల సభ జరుగుతుంది. శ్రీ విజయానంద గజపతి (ఎం పి) అధ్యక్షత వహించగలరు. ఏర్పాటయ్యే ప్రదర్శనమందు ఆంధ్రకళాకారుల చిత్రములు, ఢిల్లీ ఆంధ్ర సంఘము బొమ్మల చరిత్ర, తెలుగుభాషా సమితి వారిచే తెలుగు భాషా పుట్టు పూర్వోత్తరాల ప్రదర్శనముండును. 12 గంటలకు తిరిగి సింహము పార్టీ కన్యకాపరమేశ్వరి బుర్రకథ చెప్పుదురు.

సాయంకాలము జరిగే కవి గోష్ఠిలో శ్రీ నారాయణరెడ్డి యితర కవులు పాల్గొనగలరు. 6 గంటలకు డాక్యుమెంటరీలు ప్రదర్శింపబడును.

హయాత్‌నగర్ సమితి ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం

హయాత్‌నగర్, ఆగస్టు 22

20-8-60 తేదీన హయాత్‌నగర్ సమితి ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ లేకుండా ఎన్నికైన శ్రీ వి. పి. రాఘవాచార్యులు, శ్రీ నారాయణరెడ్డి గార్లను సన్మానించినది. ప్రభుత్వోపాధ్యాయ సంఘప్రధాన కార్యదర్శి గారగు శ్రీ. వామన్‌రావు అంజుట్టి గారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఇదే సమయమునందు ఈ 1960 61 విద్యాసంవత్సరపు సమితి సంఘపు ఎన్నికలు పరిషద్ అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతన జరుపబడినవి ఈక్రిందివారు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినారు.

1. మీర్ సాదత్ అలి (అధ్యక్షులు) 2. పి.నత్యనారాయణ(ఉపాధ్యక్షులు) 3. జనార్దన్ రావు (కార్యదర్శి) 4. శ్రీమతి వి.ఎస్. సువర్ణ(కోశాధికారి)

మిగిలిన కార్యవర్గమును 10-9-60 వ తేదీన ఘట్‌కేసర్‌లో ఎన్నుకొనబడును.

...—

మాధ్యమిక పా॥ విద్యార్థిసంఘం

ఎల్లారెడ్డిగూడ, ఆగస్టు 22

ఎల్లారెడ్డిగూడ మాధ్యమిక పాఠశాలలో విద్యార్థిసంఘము ఎన్నికలు జరిగి జి. పురుషోత్తమరావు అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా యం. కృష్ణయ్య, కార్యదర్శిగా వి. శంకరయ్య సహాయ కార్యదర్శిగా వి పాపయ్య కార్యాల కార్యదర్శిగా పి. శంకరయ్య ఎన్నికయ్యారు.

బండిక్రిందపడి బాలిక మృతి

జోగిపేట, ఆగస్టు 22

జోగిపేటలో శిరుపురంకాపురస్తుడు బండిని తోలుచు వెళ్ళుచుండగా పశువులు చెదరి పరుగెత్తినప్పుడు రోడ్ పై ఉన్న ఒక పడ్డెర బాలిక (సుమారు ఒకటిన్నరసంవత్సర వయస్సు) ప్రమాదానికి గురై వైద్యశాలకుతోనిపోయే వరకే మరణించినది. (స్వ. వి)

మెహిందీ ప్రాంతంలోని వ్యభిచార గృహాలు

నిరసనగా ఆ ప్రాంతప్రజల ఊరేగింపు

హైద్రాబాద్, ఆగస్టు 22

మహబూబ్ మెహిందీ సమీప ప్రాంతాల ప్రజలుఅక్కడ సాగుతున్న వ్యభిచారానికి నిరసనగా ఒక ఊరేగింపు తీశారు.

సుమారు ఏడు యిండ్లలో వంద మందివరకూ వారకాంతలున్నారని చెప్పబడుతున్నది.

అన్ని వర్గాలకూ చెందిన 400 మంది ప్రజలు యీఊరేగింపులో పాల్గొన్నారు. అది ఆనంద్‌గల్లీలో ప్రారంభమై చార్మినార్ పోలీసు స్టేషన్ వరకూవెళ్ళి వ్యభిచారనిరోధ కేంద్రాల రద్దును కోరారు.

ఆతరువాత సమీప ప్రాంతాలలో ఊరేగింపు జరిపారు.

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడు నాజిరుద్దీన్ అహ్మద్ ఊరేగింపుకు నాయకత్వము వహించారు.

—

ప్రణాళికా గోష్ఠులచే ప్రణాళికా దినోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

దేశమంతటా ప్రణాళికా గోష్ఠులు 1960 సెప్టెంబర్ 13వ తేదీన జాతీయ ప్రణాళికా దినోత్సవం జరుపుకుంటాయి.

దేశంలో ప్రణాళికలూ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమస్యలపైన ముఖ్యంగా తృతీయ ప్రణాళికకు సంబంధించిన సమస్యలపైన విద్యార్థులు శ్రద్ధవహించేటట్లు చూడడం ప్రణాళికా గోష్ఠులు మరింత ఆదరణ పాత్రమయ్యేటట్లుగా చేయడం-యివే యీ ఉత్సవం లక్ష్యాలు.

మూడు రోజులపాటు జరిగే యీ ఉత్సవాలు సెప్టెంబరు 13వ తేదీన ప్రారంభమవుతాయి. లేదా ఆఖరవుతాయి ఈ సందర్భంలో ఉపన్యాసాలూ, చర్చలూ, గోష్ఠులూ, వ్యాసరచనా పోటీలూ, ఫిల్ము ప్రదర్శనలూ, ప్రదర్శనాలూ, సాంస్కృతిక కార్యక్రమాలూ యేర్పాటు చేయబడతాయి.

వ్యాసరచన పోటీలో నెగ్గినవారికి రు. 250, రు. 150, రు. 100ల విలువైన మూడు బహుమతులను ప్రణాళికా సమితి యిస్తుంది.

ఈ సందర్భంలో ప్రణాళికా గోష్ఠులు చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ కృషినికూడా తీవ్రంగా సాగిస్తాయి.

—

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెపై విచారణ

జరుపబడదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22

కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఇటీవలి సమ్మెను గురించి విచారణ జరపడానికి ఒక జట్టును నియమించాలన్న ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదనీ, సమ్మెను గురించి లోగడే సిద్ధంగా వున్న సమాచారాన్ని సమీక్షించి, కొత్త సమాచారాన్ని సేకరించడానికి కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖకు చెందిన ఒక సీనియరు ఉద్యోగిని కోరారనీ కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ అబీద్ అలీ లోక్ సభలో శ్రీ రామ సుభాగ్ సింగ్ మరో ముగ్గురు సభ్యుల ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

—

దైనిక పత్రికలకై కొత్త ప్రైస్ పేజి షెడ్యూలు

అభిప్రాయాలు తెలుపడానికి మూడువారాల గడువు

కొత్తఢిల్లీ, ఆగస్టు 22

అన్ని దిన పత్రికలకు వర్తించేలా సవరించబడిన ప్రైస్ పేజి షెడ్యూలు ముసాయిదాను కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగు మంత్రాంగం నేడు ప్రకటించినది. దీనిననుసరించి 21 న. పై. వెలగల దినపత్రికలన్నీ యీ ఉత్తర్వు క్రిందికి వస్తాయి. వారపు సంచికల ఎక్కువ పేజీలతో ప్రచురించే దినపత్రికలకై వేరొక షెడ్యూలు దీనిలో కలదు. ఈక్రొత్త షెడ్యూలుపై అభిప్రాయాల తెలుపుటకు 12 సెప్టెంబరు 1960 వరకు అనగామూడు వారాల వ్యవధి ఇవ్వబడినది. ఆ తరువాత ఈ షెడ్యూలు స్థిరీకరించబడి అమలులోనికి తేబడుతుంది. దీని ప్రతులు వార్తాపత్రికలకు ప్రచురణ కర్తల సంఘాలకు పంపబడినవి.

—

కాశ్మీరు యుద్ధవిరమణ శ్రేణి

శ్రీనగర్, ఆగస్టు 22

ఈనాటి వత్సరం జులై ఆఖరువరకు యుద్ధ విరమణ శ్రేణివెంట పాకిస్తానీయులుజరిపిన 29 సరిహద్దుదాడులలో 18 మంది చనిపోయారు.

భిలాయ్‌లో ఉక్కు ఉత్పత్తి

కొత్తఢిల్లీ, ఆగస్టు 22

భిలాయ్ ఉక్కు యంత్రాగారంలో దుక్కు ఇనుము ఉత్పత్తి ఏడు లక్షల టన్నులయింది. దుక్కు ఇనుము ఉత్పత్తి చేసేదారు భిలాయ్‌లో రెండు బ్లాస్టు ఫర్నేసులు పనిచేస్తున్నాయి.

భిలాయ్‌లో ఉక్కు ఉత్పత్తిరూడా నిన్నటికి రెండులక్షల టన్నులయింది ఉక్కు ఉత్పత్తికి మూడు ఓపెన్‌హార్త్ ఫర్నేసులు పనిచేస్తున్నాయి.

ఇక్కడ ఉత్పత్తి అయిన పదకొండు వందల టన్నుల ఉక్కు కడ్డీలు యునైటెడ్ కింగ్‌డమ్‌కు పంపారని తెలిసింది. భిలాయ్‌లో ఉత్పత్తిఅయిన ఉక్కు యునైటెడ్ కింగ్‌డమ్‌కు ఎగుమతి కావడం యిదేతొలిసారి.

ఇంతకుముందు భిలాయ్ నుంచి దాదాపు ఎనిమిదివేల టన్నుల దుక్కుయినుముకూడా యునైటెడ్ కింగ్‌డమ్‌కు ఎగుమతయింది.

—

ప్రజాసహకార జాతీయ సలహా సంఘం

ప్రధానమంత్రి అధ్యక్షత క్రింద తృతీయ సమావేశం

కొత్తఢిల్లీ, ఆగస్టు 22

పునర్నిర్మించబడిన ప్రజాసహకార జాతీయ సలహా సంఘం తృతీయ సమావేశం యీ నెల 27, 28 తేదీలలో జరుగుతుంది.

ఇలాంటి సమావేశానికి ప్రధాన మంత్రి అధ్యక్షత వహిస్తారు.

వివిధ ప్రణాళికా కార్యక్రమాలను అమలు జరపడంలో స్వచ్ఛంద సంస్థలు మరింత చురుకుగా పనిచేయడానికి గల అవకాశాలను గురించి యీ సమావేశంలో చర్చలు సాగుతాయి.

—...

నవంబరులో మశూచి నిర్మూలన వారోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

దేశవ్యాప్తంగా నవంబరు 1 నుంచి మశూచి నిర్మూలన వారోత్సవం జరపాలని మశూచి నిర్మూలన సమూనా పథకాల సంఘం సిఫార్సు చేసింది. శ్రీ వి. కె. బి. సిన్హా అధ్యక్షత క్రింద యీ సంఘం సమావేశం గత శుక్రవారంనాడు జరిగింది.

1961 సెప్టెంబరులో మశూచి నిర్మూలన కార్యక్రమం ప్రారంభం కావడానికి వీలుగా ఒక కార్యక్రమం రూపొందించాలనీ, అదే సమయంలో మశూచి నిర్మూలనకు చర్యలు తీసుకోవలసిందిగా యిరుగుపొరుగు దేశాలను కోరాలనీ యీసంఘం నిర్ణయించింది.

.....

మెదక్ జిల్లాలో కాటక పరిస్థితి

హైద్రాబాద్, ఆగస్టు 22

మెదక్ జిల్లాలో దరిదాపుగా కాటక పరిస్థితి ఏర్పడినదని గత పది రోజుల నుండి ఆహార ధాన్యాల ధరలు బాగా పెరిగాయని బసవ మాణయ్య ఎం. ఎల్. ఎ. తెల్పుతున్నారు.

వర్షాలు లేక పంటలు చెడిపోయినవి జొన్నలు బియ్యం ధరలు పెరుగుతున్నవి. చెర్వులు బావులలో నీళ్ళు ఎండిపోయినవి, పశుగ్రాసంగూడా లభించడంలేదు అని వీరు తెలిపారు. ప్రభుత్వం సరసధాన్యపు దుకాణాల తెరవాలని సహాయకార్యచర్యల ప్రారంభించాలని కోరారు.

—

ప్రభుత్వ రంగంలో వివాదాలకు మధ్యవర్తిత్వం

ఐ. ఎన్. టి. యు. సి.

కార్యవర్గం సూచన

కొత్తఢిల్లీ, ఆగస్టు 22

పబ్లిక్ విభాగంలోని పారిశ్రామిక వివాదాలు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరింపబడాలని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వర్కింగు కమిటి రెండు రోజుల సమావేశాల తీర్మానం ప్రకటించినది.

ఈ మధ్యజరిగిన కేంద్ర ఉద్యోగుల సమ్మెపై చేసిన తీర్మానంలో మధ్యవర్తిత్వ విధానానికి ప్రభుత్వం శాసన రూపం ఇవ్వాలని ఉభయ పక్షాలు వివాదాలలో ఇవ్వబడే అవార్డుల అమలు పరచాలని కోరినది

—...

విదేశాలనుంచి బియ్యం కొనుగోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

1960వసంవత్సరంలో యింతవరకు 7 లక్షల టన్నుల బియ్యం విదేశాల నుంచి దిగుమతి చేసుకోబడినవనీ, ఆ సరుకు ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహారు, మహారాష్ట్ర, గుజరాత్, కేరళ, మద్రాసు, పశ్చిమబెంగాల్, మణిపూరు, త్రిపురా, అండమాన్‌లకు పంపిణీ చేయబడినదనీ కేంద్ర ఆహార ఉపమంత్రి శ్రీ ఎ.ఎం. థామస్ యీ వాళ రాజ్యసభలో శ్రీ దమాల్ కుద్రి ప్రశ్నకు యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

భారత దంత వైద్యమండలి

న్యూఢిల్లీ, ఆగస్టు 22.

భారత దంతవైద్యమండలి కార్యవర్గం కర్నల్ ఎన్ ఎన్ బెరీ అధ్యక్షత క్రింద నేడిక్కడ సమావేశమై 1961-62 ఆర్థిక సంవత్సరానికి బడ్జెటు అంచనా (1,27,000 రూపాయలు) ను ఆమోదించారు.

కర్నల్ బెరీ పశ్చిమ జర్మనీ ఆస్ట్రియా ప్రభుత్వాలఆహ్వానంపైనఆదేశాలకు వెళ్లి భారతీయులు అక్కడ దంత వైద్యంలో పోస్టుగ్రాడ్యుయేటుశిక్షణ పొందడానికిగల సౌకర్యాలను పరిశీలించి రూపొందించిన నివేదికనుకేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖకు కార్యవర్గం సిఫార్సుచేసింది.

ఈకార్యవర్గంయొక్క మరు సమావేశం వచ్చే నవంబరులో జరపడానికి నిర్ణయించబడింది.

—

కొత్తగూడెంలోని గనుల వ్యవహారాలసంస్థ హాస్టలు నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

కొత్తగూడెంలో గనుల వ్యవహారాల సంస్థలోని విద్యార్థులకు హాస్టల్ నిర్మించే విషయంలో అఖిల భారత సాంకేతిక విద్యామండలి 3,61,000 రూపాయల ఋణాన్ని సిఫార్సు చేసినదనీ, ప్రభుత్వం ఆ సిఫార్సునువరిశీలిస్తున్నదనీ కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ లోకసభలో శ్రీయుతులు బంగార్కర్, శ్రీ మధుసూదనరావుల ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

4 వ విజయవంతమైన సంయుక్త వారం!

పక్షిరాజా వారి

విమల

సాగర్ అజంతా

2 ఆటలు: 6-00, 9-30

రాజరాజేశ్వరి-వరంగల్

ఉన్నత తరగతులకు ఎడ్వాన్స్ బుకింగ్ కలదు.

—ఫ్రమియా రిలీజ్.

(Trupix)

24 వ సంయుక్త వారం!

గురుదత్ సమర్పించు

చౌధ్వీ కా చాంద్

ప్రభాత్ హైద్రాబాద్.

3 ఆటలు: 3-15, 6-15, 9-30

అలంకార్ సికింద్రాబాద్.

2 ఆటలు: 6-30, 9-30.

-జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

(Trupix)

నేటిరాత్రి నేటిరాత్రి

జైహింద్ టాకీస్

విశాఖపట్నం.

జగజ్యోతి బసవేశ్వర

(కన్నడ చిత్రము)

తా: హలోన్నప్ప భాగవతార్, రాజకుమార్, బాలకృష్ణ, ఆదోని లక్ష్మిదేవి, వి. సరోజదేవి, సునీతారాయ్, రమాదేవి, జయశ్రీ, జి. వి. అయ్యర్ నరసింహరాజు.

ఆగష్టు 26 శుక్రవారము నుండి ప్రారంభము

ఈ పల్లెటూరిలో ఒక అసాధారణ సంఘటన జరుగుచున్నది.

బిమల్ రాయ్ యొక్క అధునాతన భావములకు వెలుగుబాట నిచ్చు కళాఖండము!

బిమల్ రాయ్ ప్రొడక్షన్స్

* పరఖ్ *

తారాగణం: సాధన, వసంతచౌదరీ, మోతీలాల్ వగైరా.

దర్శకత్వం: బిమల్ రాయ్

సంగీతం-కథ: సలీల్ చౌదరీ.

దిల్‌షాద్ - హైద్రాబాద్.

ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

మిసర్వా - సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

పై తరగతులకు అడ్వాన్సు బుకింగ్ కలదు.

నిజామ్ మరియు ఆంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు:-

రషీద్ మెహతా అండ్ కంపెనీ

(Nima)

వినాయకచవితి పండుగ విడుదల

26 ఆగస్టు 1960 సాయం 2-30 లకు

"శాంతి నివాసం" నిర్మాతలచే మరొక మహత్తర సాంఘిక చిత్రము

శ్రీ ప్రొడక్షన్స్ వారి

* అభిమానం *

(తెలుగు)

తారాగణము: నాగేశ్వరరావు, నాగయ్య, రేలంగి, కె. వి. ఎస్, శర్మ, రమణాచలమ్, నల్లరామమూర్తి, అల్లురామలింగయ్య, సావిత్రి, కాంచన, కృష్ణకుమారి, ఎస్. వరలక్ష్మి వగైరా

దర్శకత్వం: సి. ఎస్. రావు.

సంగీతము: ఘంటసాల.

కమల్ - హైద్రాబాదు

అలంకార్ - సికింద్రాబాదు

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

రామా- వరంగల్ రమేష్- నిజామాబాద్

పాత్రు వరగతులకు అడ్వాన్స్ బుకింగ్.

(Nima) —రాజశ్రీ విడుదల.